ప్రజాజ్యోతి
బుధవారం 13 మే 2026
12 పేజీలు
కరీంనగర్
రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, పెద్దపల్లి

ఫార్మర్ రిజిస్ట్రీ తప్పనిసరిగా

## పూర్తి చేయించుకోవాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- ప్రభుత్వ పథకాల ప్రయోజనాలకు రైతు నమోదు అత్యవసరం
- ఎరువులు, పంట రుణాలు, ధాన్యం విక్రయాలకు రైతు నమోదు సంఖ్య తప్పనిసరి



04

# జనావాసాల్లో బారు... కాలనీవాసుల ఇబ్బందులు...





రోడ్డుపైనే వంటలు చేస్తున్న దృశ్యం

- నిబంధనలకు నీళ్లు... మామూళ్ల మత్తులో తూగుతున్న అధికారులు
- ఫిర్యాదు చేసినా పట్టించుకోని అధికారులు
- బార్ తొలగించాలని కాలనీవాసుల డిమాండ్
- రోడ్లపైనే పార్కింగ్... బహిరంగ మూత్ర విసర్జనతో అవస్థలు
- ఆ రోడ్డు వెంట నడవాలంటేనే జంకుతున్న మహిళలు

02

హుజురాబాద్, మే 12, ప్రజా జ్యోతి :

పట్టణంలోని జనావాస ప్రాంతంలో కొనసాగుతున్న స్వాగత్ బార్ కారణంగా స్థానిక కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నివాస ప్రాంతానికి సమీపంలోనే బార్ నిర్వహణ జరుగుతుండటంతో రాత్రి వేళల్లో మద్యం సేవించిన వారి హంగామా రోజురోజుకు పెరుగుతోందని సోషల్ వెల్ఫేర్ కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. అంతేకాకుండా బార్ సమీపంలోనే మున్సిపల్ కార్యాలయం, ఆర్ అండ్ బి కార్యాలయం, వారసంత జరిగే ప్రదేశం, మున్సిపల్ పార్కు, కాంగ్రెస్ పార్టీ కార్యాలయం, సినిమా థియేటర్ ఉండటంతో వివిధ అవసరాల నిమిత్తం ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లే వారికి, వారసంతకు వచ్చే ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. మందుబాబుల హంగామాతో ప్రశాంతంగా ఉండాల్సిన ప్రాంతం అశాంతికి కేంద్రంగా మారుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ అభినందనలు టి పి ఏ దశాబ్ది ఉత్సవాల్లో డా.యెలగొండ ఆంజనేయులకు రాష్ట్ర స్థాయి లో అత్యున్నత పురస్కార డికేడ్ ఆఫ్ సర్వీస్ అవార్డు 2026

**గంభీరావుపేట మే 12 (ప్రజా జ్యోతి)**

తెలంగాణ సైకాలజిస్ట్ అసోసియేషన్ (టిపిఏ) దశాబ్ది ఉత్సవాలు హైదరాబాద్‌లోని ఫిలింనగర్ కల్చరల్ సెంటర్లో అట్టహాసంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా గంభీరావుపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆఫ్ ఇంగ్లీష్ మరియు సైకాలజిస్ట్‌గా సేవలందిస్తున్న డాక్టర్ యెలగొండ ఆంజనేయులు, ప్రెసిడెంట్ ఆఫ్ తెలంగాణ సైకాలజిస్ట్ అసోసియేషన్ ఆఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా గారికి* డికేడ్ ఆఫ్ సర్వీస్ అవార్డు 2026" ప్రదానం చేశారు. సైకాలజీ రంగంలో దాదాపు పదేళ్లపాటు విశేష సేవలు అందించినందుకు ఈ పురస్కారం అందజేశారు. టి పి ఏ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ మోత్కూరి రామచందర్ గారి ఆధ్వర్యంలో, మాజీ గవర్నర్ మరియు కేంద్ర మంత్రి బండారు దత్తాత్రేయ, మాజీ మంత్రి, జాతీయ మహిళా కమిషన్ సభ్యురాలు త్రిపురాణ వెంకటరత్నం చేతుల మీదుగా అవార్డు అందించడం విశేషం. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వి. విజయలక్ష్మి, అధ్యాపకులు, సైకాలజిస్టు, మిత్రులు, మేధావులు అభినందనలు తెలిపారు. ఆయన సేవలు మానసిక ఆరోగ్య అవగాహనకు, విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి , నవ సమాజ నిర్మాణం కోసం దోహదమని పేర్కొన్నారు. యువతకు స్ఫూర్తిగా నిలుస్తాయని అభిప్రాయపడ్డారు.




## టీ స్టాళ్లలో సిగరెట్ల విక్రయాలు నిషేధం

- సుల్తానాబాద్‌లో ఎస్సై చంద్రకుమార్ ఆకస్మిక తనిఖీలు

**సుల్తానాబాద్, మే 12 (ప్రజా జ్యోతి):**

పట్టణంలో టీ స్టాళ్లలో సిగరెట్లు విక్రయించవద్దని సుల్తానాబాద్ ఎస్సై చంద్రకుమార్ హెచ్చరించారు. మంగళవారం పట్టణంలోని పలు టీ స్టాళ్లు, సీక్రెట్ జోన్ గదులపై పోలీసులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా టీ స్టాల్ యజమానులతో మాట్లాడిన ఎస్సై, విద్యార్థులు యువతను దృష్టిలో పెట్టుకుని పొగాకు ఉత్పత్తుల విక్రయాలను నియంత్రించాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘిస్తూ సిగరెట్లు విక్రయించినా, రహస్య గదుల్లో సిగరెట్లు సేవనానికి అవకాశం కల్పించినా చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. పట్టణంలో అసాంఘిక కార్యకలాపాలు, అక్రమ సేవనంపై ప్రత్యేక నిఘా కొనసాగుతోందని తెలిపారు. ప్రజల ప్రశాంతతకు భంగం కలిగించే చర్యలను ఎట్టి పరిస్థితుల్లో సహించబోమని స్పష్టం చేశారు. తనిఖీల్లో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



# జనావాసాల్లో బారు... కాలనీవాసుల ఇబ్బందులు...

- - నిబంధనలకు నీళ్లు... మామూళ్ల మత్తులో తూగుతున్న అధికారులు
- - ఫిర్యాదు చేసినా పట్టించుకోని అధికారులు
- - బార్ తొలగించాలని కాలనీవాసుల డిమాండ్
- - రోడ్లపైనే పార్కింగ్... బహిరంగ మూత్ర విసర్జనతో అవస్థలు
- - ఆ రోడ్డు వెంట నడవాలంటేనే జంకుతున్న మహిళలు

**హుజూరాబాద్, మే 12, ప్రజా జ్యోతి :**

పట్టణంలోని జనావాస ప్రాంతంలో కొనసాగుతున్న స్వాగత్ బార్ కారణంగా స్థానిక కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నివాస ప్రాంతానికి సమీపంలోనే బార్ నిర్వహణ జరుగుతుండటంతో రాత్రి వేళల్లో మద్యం సేవించిన వారి హంగామా రోజు రోజుకు పెరుగుతోందని సోషల్ వెల్ఫేర్ కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. అంతేకాకుండా బార్ సమీపంలోనే మున్సిపల్ కార్యాలయం, ఆర్ అండ్ బి కార్యాలయం, వారసంత జరిగే ప్రదేశం, మున్సిపల్ పార్కు, కాంగ్రెస్ పార్టీ కార్యాలయం, సినిమా థియేటర్ ఉండటంతో వివిధ అవసరాల నిమిత్తం ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లే వారికి, వారసంతకు వచ్చే ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. మందుబాబుల హంగామాతో ప్రశాంతంగా ఉండాల్సిన ప్రాంతం అశాంతికి కేంద్రంగా మారుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**మున్సిపల్ రోడ్డుపైనే వంటలు**

ఇటీవల గ్యాస్ కొరత కారణంగా స్వాగత్ బార్ నిర్వాహకులు బార్ వెనక వైపున ఉన్న మున్సిపల్ రోడ్డుపైనే టెంటు వేసి కట్టెల పొయ్యి ఏర్పాటు చేసి వంటలు చేస్తున్నారు. ప్రజల రాకపోకలకు ఉపయోగపడే రోడ్డుపైనే వంటలు నిర్వహించడం పట్ల కాలనీవాసులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు పట్టించుకోకపోవడంతో బార్ నిర్వాహకులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శిస్తున్నారు. సోషల్ వెల్ఫేర్ కాలనీలోని మున్సిపల్ రోడ్డుపై వంటలు చేస్తున్నప్పటికీ కూడా ఎలాంటి చర్యలు లేకపోవడం అధికారుల పనితీరుపై అనుమానాలు రేకెత్తిస్తోందని స్థానికులు అంటున్నారు.

**నిబంధనలకు విరుద్ధంగా బార్ నిర్వహణ...?**

నివాస ప్రాంతానికి అత్యంత సమీపంలో బార్ కొనసాగుతుండటంపై స్థానికులు అనేక అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. పాఠశాలలు, కాలనీలు, దేవాలయాలు ఉన్న ప్రాంతాల్లో ఇలాంటి వ్యాపారాలకు అనుమతులు ఎలా ఇచ్చారనే ప్రశ్నలు లేవనెత్తుతున్నారు. బార్ నిర్వహణలో పార్కింగ్, భద్రత, పరిశుభ్రత వంటి నిబంధనలు పూర్తిగా గాలికొదిలేశారని విమర్శిస్తున్నారు. బార్ వద్దకు వచ్చే వాహనాలు ఇష్టారాజ్యంగా రోడ్లపైనే నిలిపివేయడంతో అత్యవసర పరిస్థితుల్లో కూడా వాహనాలు వెళ్లలేని పరిస్థితి నెలకొంటోందని స్థానికులు చెబుతున్నారు.

**మహిళలు, విద్యార్థులకు ఇబ్బందులు**

బార్‌కు వచ్చే కొందరు మద్యం మత్తులో రోడ్లపైనే తిరుగుతూ అసభ్యంగా ప్రవర్తిస్తున్నారని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. బహిరంగంగానే మూత్ర విసర్జన చేయడం వల్ల దుర్వాసనతో పాటు తీవ్ర అసౌకర్యం కలుగుతోందని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతిరోజూ విద్యార్థులు, ఉద్యోగులు, మహిళలు వెళ్లే మార్గం కావడంతో భయాందోళనలు నెలకొన్నాయని చెబుతున్నారు. రాత్రి వేళల్లో ఒంటరిగా వెళ్లడానికి కూడా ప్రజలు జంకుతున్న పరిస్థితి ఉందని స్థానికులు పేర్కొంటున్నారు.








**ఫిర్యాదులు చేసినా స్పందించని అధికారులు**

ఈ సమస్యపై ఇప్పటికే పలుమార్లు సంబంధిత శాఖల అధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. స్థానిక ప్రజల ఇబ్బందులను పట్టించుకోకుండా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడుతున్నారు. కొంతమంది అధికారులు మామూళ్ల మత్తులో సమస్యను కావాలనే పక్కన పెడుతున్నారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. ప్రజలు ఫిర్యాదు చేస్తే పరిశీలిస్తామని చెప్పి కాలయాపన చేస్తున్నారే తప్ప సమస్య పరిష్కారానికి ముందుకు రావడం లేదని స్థానికులు అంటున్నారు.

**ప్రజల్లో పెరుగుతున్న ఆగ్రహం**

కాలనీలో రోజురోజుకు పరిస్థితి విషమిస్తుండటంతో ప్రజల్లో ఆగ్రహం పెరుగుతోంది. చిన్నారులు, మహిళలు, వృద్ధులు ఇబ్బందులు పడుతున్నప్పటికీ అధికారులు స్పందించకపోవడంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. ప్రశాంత వాతావరణం కోసం ఇళ్లు కట్టుకున్న తమకు ఇప్పుడు నిత్యం భయాందోళనలు తప్పడం లేదని స్థానికులు వాపోతున్నారు.

**బార్ తొలగించకపోతే ఆందోళన**

జనావాస ప్రాంతంలో కొనసాగుతున్న బార్‌ను వెంటనే తొలగించాలని కాలనీవాసులు డిమాండ్ చేస్తున్నారు. సమస్యను వెంటనే పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరిస్తున్నారు. ప్రజా ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

### వెంటనే బార్‌ను తొలగించాలి

సొల్లు అనిల్ కుమార్, సోషల్ వెల్ఫేర్ కాలనీ వాసులు

జనావాసాల మధ్య ఏర్పాటు చేసిన స్వాగత్ బార్‌ను వెంటనే ఇక్కడి నుంచి తొలగించాలి. మద్యం మత్తులో ఉన్న కొందరి చేష్టలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. రోడ్డు వెంట వెళ్లే మహిళల పట్ల మద్యం మత్తులో వారు అసభ్యకరంగా వ్యవహరిస్తున్నారు.



### రాత్రివేళల్లో బహిరంగంగా మద్యం సేవిస్తున్నారు

- దాసరి రాజేష్, సోషల్ వెల్ఫేర్ కాలనీవాసులు

రాత్రి వేళల్లో కొంతమంది బార్‌లో మద్యం కొనుగోలు చేసి బార్ పక్కనే ఉన్న చెట్ల కింద మద్యం సేవిస్తున్నారు. అటువైపుగా వచ్చే మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నారు. బార్ కారణంగా ఆ రోడ్డు వెంట నడవాలంటేనే కాలనీవాసులు భయపడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మా కాలనీలో బార్‌ను తొలగించాలి.



# నేటి నుంచి ఇంటర్ సప్లమెంటరీ పరీక్షలు.. నిర్వహణకు సర్వం సిద్ధం

**పెద్దపల్లి ప్రతినిధి, మే 12 ప్రజా జ్యోతి;**

జిల్లాలో ఇంటర్మీడియట్ సప్లమెంటరీ పరీక్షల నిర్వహణకు అధికారులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ నెల 13వ తేదీ నుంచి 21వ తేదీ వరకు పరీక్షలు నిర్వహించనున్నట్లు జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి తెలిపారు. పరీక్షలు రెండు సెషన్లలో జరుగనున్నాయి. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు మొదటి సెషన్, మధ్యాహ్నం 2:30 గంటల నుంచి సాయంత్రం 5:30 గంటల వరకు రెండో సెషన్ నిర్వహించనున్నారు. జిల్లాలో మొత్తం 13 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఫస్ట్ ఇయర్‌కు చెందిన 3,664 మంది విద్యార్థులు, సెకండ్ ఇయర్‌కు చెందిన 1,414 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానుండగా, మొత్తం 5,078 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. పరీక్షల నిర్వహణ కోసం ఇద్దరు డీఈసీ సభ్యులు, ఇద్దరు సిట్టింగ్ స్క్వాడ్ సభ్యులు, ఒక ఫ్లయింగ్ స్క్వాడ్ బృందం, ఒక కస్టోడియన్‌ను నియమించినట్లు అధికారులు తెలిపారు. విద్యార్థులు సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేరుకునేలా ప్రత్యేక బస్సు రూట్లను కూడా ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. పరీక్ష కేంద్రాలలో విద్యార్థులకు సరిపడా వెలుతురు, తాగునీటి సదుపాయాలు కల్పించినట్లు జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి తెలిపారు. విద్యార్థులు సమయానికి పరీక్ష కేంద్రాలకు చేరుకుని ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయాలని సూచించారు.





# శంకరపట్నంలో బీఆర్ఎస్ నాయకుల వరి ధాన్యం కొనుగోలు చేయాలని ధర్నా

**శంకరపట్నం:మే 12( ప్రజా జ్యోతి)**

కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలంలోని వరి ధాన్యానికి వెంటనే కొనుగోళ్లు చేపట్టాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు శంకరపట్నం మండల కేంద్రంలో శుక్రవారం ధర్నా చేపట్టారు. మండల వ్యవసాయ మార్కెట్ యార్డు ఎదుట బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నేతృత్వంలో నిర్వహించిన ఈ ధర్నాలో రైతులు, పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రభుత్వం వద్ద కొనుగోళ్లలో జాప్యం చేస్తుందని, తేమ శాతం పేరిట రైతులను ఇబ్బంది పెడుతున్నారని ఆరోపించారు. ధర్నాలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ, "గతంలో కేసీఆర్ ప్రభుత్వం రైతులకు మద్దతుగా నిలిచింది. ఇప్పుడు వరి ధాన్యం పొలాల్లోనే ఉండిపోయింది. కొనుగోలు కేంద్రాలు సక్రమంగా తెరవడం లేదు. రైతులు రోడ్డున పడుతున్నారు" అని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే వరి ధాన్యానికి క్వింటాలుకు కనీస మద్దతు ధర ప్రకటించి, తేమ నిబంధనలు సడలించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళనను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ధర్నా అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గంట మైపాల్ మాజీ జెడ్పీటిసి లింగంపల్లి శ్రీనివాస్ రెడ్డి పొద్దుటూరి సంజీవరెడ్డి సర్పంచులు , రైతు సంఘాల నేతలు, గ్రామ శాఖ నాయకులు పాల్గొన్నారు. పోలీసులు భద్రతా ఏర్పాట్లు చేశారు.

# రుక్మాపూర్ లో రైతుల రాస్తారోకో

**చొప్పదండి, మే 12 ( ప్రజాజ్యోతి):**

ప్రభుత్వం ఎన్ని హామీలు ఇస్తున్నప్పటికీ మిల్లర్లు మళ్ళీ 43 కేజీల తూకం వేస్తూ తరుగు తీస్తున్నారని ఆరోపిస్తూ చొప్పదండి మండలం రుక్మాపూర్ వద్ద రాష్ట్ర రహదారిపై రుక్మాపూర్ గ్రామ రైతులు మంగళవారం గంటసేపు రాస్తారోకో నిర్వహించారు. రుక్మాపూర్ గ్రామానికి చెందిన రైతులు 200 మందికి పైగా రాష్ట్ర రహదారిపై గంటసేపు బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ధాన్యం కొనుగోలులో జరుగు దోపిడీ నివారించాలని డిమాండ్ చేశారు. పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ నరేష్ రెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని, విద్యార్థులకు పోటీ పరీక్షలు ఉన్నందున వాహనాలను వెళ్ళనివ్వాలని రైతులను అభ్యర్థించి నచ్చ చెప్పి వాహనాలను పునః ప్రారంభింపజేశారు. ఈ సందర్భంగా బిజెపి కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు దొంతి సారపు సంపత్ మాట్లాడుతూ స్థానిక శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ఎన్ని హామీలు ఇస్తున్నప్పటికీ మిల్లర్లు వినకుండా 43 కేజీలు తూకం వేస్తేనే ధాన్యం తీసుకుంటామని, లేకుంటే తీసుకోమని తెగేసి చెబుతున్నారని అన్నారు. సదరు రైస్ మిల్లర్ల పై వెంటనే చర్య తీసుకుని తరుగుదోపిడిని అరికట్టాలని, అదేవిధంగా నాణ్యమైన వడ్లను ఏ కేటగిరీలో కాకుండా బి కేటగిరీలో కొనుగోలు చేస్తూ క్వింటాలకు 20 రూపాయలు తక్కువ ధర చెల్లిస్తున్నప్పటికీ స్థానిక శాసనసభ్యులుగాని ప్రభుత్వ అధికారులు గానీ ప్రశ్నించడం లేదని ఆరోపించారు. వడ్లను ఏ కేటగిరిలో కొనుగోలు చేయాలని,తరుగుదోపిడి నివారించాలని డిమాండ్ చేశారు.



# బస్టాండ్ కూడలి వద్దకు బస్ రావాలని గ్రామస్తుల ధర్నా

**ఇల్లంతకుంట మే 12(ప్రజజ్యోతి)**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం లోని3 పెద్దలింగాపురం గ్రామంలో సిరిసిల్ల డిపోకి చెందిన ఆర్టీసీ బస్సు సిరిసిల్ల నుంచి ఇల్లంతకుంట కు వెళ్ళు. అర్ టి సి బస్సు తమ గ్రామంలోని బస్టాండ్ కూడలి వద్దకు వచ్చి వెళ్లాలని మంగళవారం రోజు పెద్దలింగపూర్ సర్పంచ్ గనేరం వసంత నర్సయ్యా ఆధ్వర్యంలో గ్రామస్తులు ఇల్లంతకుంటబస్సుకేదురుగాధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ గన్నేరం వసంత నర్సయ్య మాట్లాడుతూ మండలంలోని అతి పెద్ద గ్రామం పెద్దలింగాపూర్ గ్రామానికి గతంలో సిరిసిల్ల డిపోకి చెందిన ఆర్టీసీ బస్సు సిరిసిల్ల నుంచి వయా పెద్దలింగాపూర్ మీదుగా ఇల్లంతకుంట వెళ్లేది.గతంలో వచ్చిన రూట్ మ్యాప్ ప్రకారంగా బస్టాండ్ మీదుగా వెళ్లాలని కోరారు. ధర్నా లో సర్పంచ్ తో పాటు ఇరవై మంది గ్రామస్తులు పాల్గొన్నారు



# మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలిగా తీగల పుష్పలత

**ఇల్లంతకుంట మే12 (ప్రజజ్యోతి)**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలిగా తీగల పుష్పలత గౌడ్ ను నియమిస్తూ జిల్లా అధ్యక్షురాలు కాముని వనిత ఉత్తర్వులను మంగళవారం అందజేశారు. అనంతారం గ్రామానికి చెందిన తీగల పుష్పలత గౌడ్ మాజీ ఎంపీటీసీ గా వ్యవహరించారు. ఈ సందర్భంగా పుష్పలత గౌడ్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన మానకొండూర్ నియోజకవర్గ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్య నారాయణకు, మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ , ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జిల్లా అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ మండల నాయకులకు, ప్రజా ప్రతినిధులకు, పార్టీ శ్రేణులకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ కోసం కృషి చేస్తానని, అదేవిధంగా ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తానని ఆమె పేర్కొన్నారు.



# గుల్లకోటలో బడి బాట కార్యక్రమం,

**ఎండపల్లి, మే 12, ప్రజా జ్యోతి**



తెలంగాణ ప్రభుత్వం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక"లో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం విద్యా వారోత్సవాలను నిర్వహిస్తోంది. దానిలో భాగంగా జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం లోని గుల్లకోట గ్రామంలో బడి ఈడు పిల్లలను గుల్లకోట పాఠశాలలో చేర్పించ వలసిందిగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు చందూరి రాజిరెడ్డి గ్రామ సర్పంచ్ గొల్లపెల్లి మల్లేష్ గౌడ్ ఉపాధ్యాయ బృందం తల్లిదండ్రులను కోరారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడం, మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం బడిబాట కార్యక్రమం ద్వారా విద్యార్థులను ఆకర్షించడం జరుగుతుంది,

# కొండగట్టులో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రత్యేక పూజలు

**వేములవాడ,మే,12:ప్రజాజ్యోతి.**

పెద్ద హనుమాన్ జయంతి పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ అంజన్న క్షేత్రం భక్తులతో పోటెత్తింది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ఆయనకు పూర్ణకుంభంతో స్వాగతం పలికి, తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ధర్మానికి ప్రతీకగా, అచంచలమైన సేవాభావానికి ఆదర్శంగా నిలిచిన ఆంజనేయ స్వామి వారి కృపాకటాక్షాలు రాష్ట్ర ప్రజలందరిపై ఉండాలని మనసారా ప్రార్థించినట్లు తెలిపారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరూ సుఖశాంతులతో వర్ధిల్లాలని, ముఖ్యంగా రైతాంగానికి సమృద్ధిగా వానలు కురిసి పంటలు బాగా పండాలని స్వామివారిని వేడుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. హనుమంతుని భక్తి, బలం, నిస్వార్థ సేవా స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని, ప్రజాసేవలో మరింత నిబద్ధతతో ముందుకు సాగుతామని ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, ఆలయ అధికారులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.





## కొండగట్టు ఆంజనేయస్వామిని దర్శించిన... ప్రభుత్వ విప్ విజయరమణరావు

**పెద్దపల్లి, ప్రతినిధి మే 12 ప్రజా జ్యోతి;**

పెద్దహనుమాన్ జయంతి సందర్భంగా జగిత్యాల జిల్లా కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందారు. రాష్ట్ర ప్రజలు సుఖశాంతులతో ఉండాలని, తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, హనుమాన్ భక్తులు పాల్గొని స్వామివారికి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. భక్తులతో కలిసి ప్రభుత్వ విప్ విజయరమణరావు ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

---

## ఫార్మర్ రిజిస్ట్రీ తప్పనిసరిగా పూర్తి చేయించుకోవాలి

- **జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**
- **ప్రభుత్వ పథకాల ప్రయోజనాలకు రైతు నమోదు అత్యవసరం**
- **ఎరువులు, పంట రుణాలు, ధాన్యం విక్రయాలకు రైతు నమోదు సంఖ్య తప్పనిసరి**

**పెద్దపల్లి, ప్రతినిధి మే-12 ప్రజా జ్యోతి;**

పెద్దపల్లి జిల్లాలోని ప్రతి పట్టాదార్ పాసుబుక్ కలిగిన రైతు సోదరీ సోదరులు తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రీ (రైతు నమోదు) ప్రక్రియను పూర్తి చేయించుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. రైతులు తమ సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారి (AEO)ను సంప్రదించి ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియను ఆన్లైన్‌లో పూర్తి చేయించుకోవాలని తెలిపారు. రైతు నమోదు పూర్తయిన అనంతరం ప్రతి రైతుకు ప్రత్యేకమైన రైతు నమోదు సంఖ్య ఆన్లైన్‌లో కేటాయించబడుతుందని పేర్కొన్నారు. ఫార్మర్ రిజిస్ట్రీ చేయించుకోని రైతులు భవిష్యత్తులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పలు సంక్షేమ, వ్యవసాయ సంబంధిత పథకాల ప్రయోజనాలు పొందడంలో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని కలెక్టర్ తెలిపారు. ఫార్మర్ రిజిస్ట్రీ సంఖ్య లేకుండా కేంద్ర ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు పొందడం సాధ్యం కాదని, అలాగే పంటలకు అవసరమైన ఎరువుల కొనుగోలు, పంట రుణాల మంజూరు, వరి, మొక్కజొన్న మరియు ఇతర ధాన్యాల విక్రయాల కోసం కూడా రైతు నమోదు సంఖ్య తప్పనిసరిగా అవసరమవుతుందని స్పష్టం చేశారు. అందువల్ల పెద్దపల్లి జిల్లాలోని అన్ని పట్టాదార్ పాసుబుక్ కలిగిన రైతులు తమ సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించి ఫార్మర్ రిజిస్ట్రీ అనే అతి ముఖ్యమైన ప్రక్రియను వెంటనే పూర్తి చేయించుకుని అన్ని రకాల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ప్రయోజనాలు పొందాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.



# కొనుగోళ్ల పై నిర్లక్ష్యం వహిస్తే అధికారులపై వెంటనే చర్యలు తీసుకుంటాం

- **అవసరమైతే అన్ని ప్రైవేట్ గోదాములను ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకోవాలి**
- **కొనుగోలు కేంద్రాల్లోనే నాణ్యత పరిశీలన పూర్తి చేసి వెంటనే రశీదులు ఇవ్వాలి**
- **స్థానిక హమాలీలను 100 శాతం వినియోగించి ఎక్కడా కొరత రాకుండా చూడాలి**
- **ఖాళీగా ఉన్న ట్రాక్టర్లు, డీసీఎంలు సహా అన్ని వాహనాలను రవాణాకు వినియోగించాలి**
- **ధాన్యం కొనుగోళ్లపై వచ్చే ప్రతికూల వార్తలకు వెంటనే స్పందించాలి**
- **జిల్లా కలెక్టర్లు కార్యాలయాలకు పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో పర్యటించాలి**
- **మొక్కజొన్న, ధాన్యం కొనుగోళ్లపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన సీఎం రేవంత్**

**పెద్దపల్లి ప్రతినిధి, మే-12 ప్రజా జ్యోతి;**





ధాన్యం, మొక్కజొన్న పంట కొనుగోళ్లపై నిర్లక్ష్యం వహిస్తే అధికారులపై వెంటనే చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి సంబంధిత అధికారులను హెచ్చరించారు. మంగళవారం మొక్కజొన్న, ధాన్యం కొనుగోళ్ల పై సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, వాకిటి శ్రీహరి, దనసరి అనసూయ (సీతక్క), అడ్లూరి లక్ష్మణ్ కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావులతో కలిసి అన్ని జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి ఐడీఓసీ నుండి పాల్గొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ మొక్కజొన్న, ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జిల్లా యంత్రాంగం సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. జిల్లాలో ఉన్న ప్రతి ప్రైవేట్ గోదామును అవసరమైతే ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకోవాలని, అవసరమైన అన్ని చట్టాలను వినియోగించి నిల్వ సదుపాయాలను పెంచాలని సూచించారు. కమ్యూనిటీ హాళ్లు, రైతు బజార్లను తాత్కాలిక షెడ్లుగా వినియోగించాలని ఆదేశించారు. జిల్లా ఎస్పీలు, ఉన్నత స్థాయి పోలీసు అధికారులు కొనుగోలు ప్రక్రియలో చురుకుగా పాల్గొనాలని, అవసరమైన వాహనాల ఏర్పాట్లు వెంటనే పూర్తి చేయాలని సూచించారు.

జిల్లాలో స్థానిక హమాలీలను 100 శాతం వినియోగించుకునేలా కార్యాచరణ రూపొందించాలని, ఎక్కడా హమాలీల కొరత రాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. హమాలీలు అధిక మొత్తంలో డబ్బు డిమాండ్ చేస్తే వారి లైసెన్సులను రద్దు చేయాలని, అవసరమైన పోలీసు సహకారం తీసుకోవాలని స్పష్టం చేశారు. కొన్ని చోట్ల ధాన్యం రైస్ మిల్లులకు చేరిన తర్వాత రైతులకు రశీదులు ఇస్తుండటం వల్ల కోతలు జరుగుతున్నాయని, ఇది ఎట్టి పరిస్థితుల్లోనూ జరగకూడదని సీఎం స్పష్టం చేశారు. కొనుగోలు కేంద్రాల్లోనే నాణ్యత పరిశీలన అనంతరం రైతులకు వెంటనే రశీదులు ఇవ్వాలని, రైస్ మిల్లుల వద్ద ఎలాంటి కోతలు ఉండకూడదని ఆదేశించారు. పంట రవాణా కోసం ఖాళీగా ఉన్న అన్ని వాహనాలు, ట్రాక్టర్లు, డీసీఎంలను పూర్తిస్థాయిలో వినియోగించాలని అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల వద్ద టార్పాలిన్ కవర్లు సిద్ధంగా ఉంచాలని సూచించారు. తడిసిన ధాన్యం కొనుగోళ్లకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ప్రతి రైస్ మిల్లుకు కొనుగోళ్ల పర్యవేక్షణ కోసం సమర్థవంతమైన అధికారిని నియమించాలని, ఆయా అధికారులు ప్రతి రోజూ నివేదికలు పంపించాలని సీఎం ఆదేశించారు. కొనుగోళ్ల వ్యవహారంపై జిల్లా కలెక్టర్లు పూర్తి బాధ్యత తీసుకోవాలని స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్లు సాధారణ విధానాన్ని విడిచి మిషన్ మోడ్‌లో పని చేయాలని, కేవలం కార్యాలయాలకు పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో పర్యటించాలని సీఎం ఆదేశించారు. ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి పత్రికల్లో వచ్చే ప్రతికూల వార్తలను జిల్లా కలెక్టర్లు వెంటనే స్పందించి పరిష్కరించాలని సీఎం ఆదేశించారు. రిజాయిండర్లు క్రమం తప్పకుండా మీడియాకు పంపించాలని సూచించారు. తప్పుడు వార్తలను ఎదుర్కోవడంలో కొంతమంది అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అసంతృప్తి వ్యక్తం చేశారు.ప్రతికూల వార్తలపై వెంటనే స్పందించాలని, ప్రతి రోజు టెలీకాన్ఫరెన్స్ నిర్వహించి కొనుగోళ్ల పురోగతిని సమీక్షించాలని ఆదేశించారు. కొనుగోళ్ల అంశాన్ని తేలికగా తీసుకునే అధికారులపై వెంటనే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతిరోజూ వివిధ సమస్యలపై రైతులు రోడ్డెక్కుతున్న పరిస్థితి రావద్దని, రవాణా కోసం నిబంధనల ప్రకారం వాహనాలు ఇవ్వని ట్రాన్స్‌పోర్ట్ కాంట్రాక్టర్లపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని సీఎం ఆదేశించారు.

పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఈ యాసంగి సీజన్‌లో తెలంగాణ ప్రభుత్వం రికార్డు స్థాయిలో 90 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యంగా నిర్ణయించిందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం కేవలం 52 లక్షల మెట్రిక్ టన్నుల లక్ష్యాన్ని మాత్రమే నిర్దేశించిందన్నారు. ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 8,575 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా 25 లక్షల 78 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు తెలిపారు.

ప్రస్తుతం కొనుగోలు కేంద్రాల వద్ద 11 లక్షల 52 వేల టన్నుల ధాన్యం పెండింగ్‌లో ఉందన్నారు. రైతులకు కనీస మద్దతు ధర చెల్లింపుల కోసం ఇప్పటివరకు రూ. 3,873 కోట్లను బ్యాంకుల ద్వారా విడుదల చేసినట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 18 కోట్ల 68 లక్షల గన్నీ సంచులను అందుబాటులో ఉంచామని, ఎటువంటి కొరత లేదని స్పష్టం చేశారు.

జిల్లా కలెక్టర్లు హమాలీలు, రవాణా సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని మంత్రి ఆదేశించారు. క్షేత్రస్థాయిలో ఎలాంటి సమస్యలు ఉన్నా వెంటనే ఫీడ్‌బ్యాక్ అందేలా వ్యవస్థ ఉండాలని సూచించారు. ధాన్యం కొనుగోళ్లపై జిల్లా కలెక్టర్లు పూర్తి బాధ్యత తీసుకోవాలని మంత్రి స్పష్టం చేశారు. కొనుగోలు కేంద్రాల వద్ద గన్నీ సంచులు, హమాలీలు, రవాణా వాహనాల కొరత లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రైతులకు చెల్లింపులు వేగంగా జరిగేలా ట్యాబ్ ఎంట్రీలు వెంటనే పూర్తి చేయాలని సూచించారు.




వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, యాసంగి సీజన్‌లో భారీగా మొక్కజొన్న దిగుబడి వచ్చిందని, రైతులు ఇబ్బందులు పడకుండా కొనుగోళ్లు సజావుగా నిర్వహించాలని అన్నారు. ఇతర రాష్ట్రాల నుంచి ధాన్యం, మొక్కజొన్న తెలంగాణలోకి రాకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని మంత్రి ఆదేశించారు. అవసరమైన బందోబస్తు, విజిలెన్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. వర్షాల సూచనలపై ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహిస్తూ కొనుగోళ్ల వేగాన్ని పెంచాలని అధికారులను ఆదేశించారు.

రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు మాట్లాడుతూ రాష్ట్రంలో పెద్ద ఎత్తున మొక్కజొన్న కొనుగోళ్లు జరుగుతున్నాయని తెలిపారు. రాబోయే ఒక నెల అత్యంత కీలకమని, రైతులకు ఎలాంటి నష్టం కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. యాసంగి సీజన్‌లో రాష్ట్రవ్యాప్తంగా 16 లక్షల ఎకరాల్లో మొక్కజొన్న సాగు జరిగి, ఎకరానికి సగటున 25 క్వింటాళ్ల దిగుబడి వచ్చిందన్నారు. మొక్కజొన్న కొనుగోళ్ల కోసం రాష్ట్ర మంత్రివర్గం రూ. 4,178 కోట్లను ఆమోదించిందని తెలిపారు. ఇప్పటివరకు ప్రభుత్వం ద్వారా 8 లక్షల మెట్రిక్ టన్నుల మొక్కజొన్న కొనుగోలు జరగగా, ప్రభుత్వం కొనుగోళ్లు ప్రారంభించిన తర్వాత ప్రైవేట్ వ్యాపారులు కూడా అధిక ధరలకు మరో 6 లక్షల టన్నులు కొనుగోలు చేసినట్లు తెలిపారు. మొత్తం 14 లక్షల 90 వేల మెట్రిక్ టన్నుల నిల్వ అవసరం ఉండగా ఇప్పటికే 10 లక్షల టన్నుల నిల్వ సామర్థ్యాన్ని సిద్ధం చేసినట్లు చెప్పారు. అవసరమైన గన్నీ సంచులు అందుబాటులో ఉంచామని, అంతర్జాతీయ పరిస్థితుల కారణంగా సరఫరాలో కొంత అంతరాయం ఉన్నప్పటికీ ప్రత్యామ్నాయ చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రైతులు స్వయంగా గన్నీ సంచులు తీసుకువస్తే డీబీటీ ద్వారా చెల్లింపులు చేస్తున్నామని పేర్కొన్నారు. హమాలీలు, గన్నీ సంచులు, నిల్వ సామర్థ్యం అంశాలపై కలెక్టర్లతో నిరంతర సమన్వయం కొనసాగుతోందని తెలిపారు. హమాలీ చార్జీలను ఒక్కో సంచికి రూ. 8.50కు పెంచినట్లు చెప్పారు. అవసరమైన రవాణా వాహనాలను కూడా సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు. ఈ సమావేశంలో డీసీఎస్ఓ శ్రీనాధ్, జిల్లా సహకార అధికారి శ్రీమాల, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్, డీఆర్‌డీఓ కాళిందిని, జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్, జిల్లా మేనేజర్ సివిల్ సప్లైస్ కార్పొరేషన్ శ్రీకాంత్, ఆర్టీఓ రంగారావు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# మొక్కజొన్న నిల్వకు అదనంగా 5 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాం సిద్ధం

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- రేపటి నుంచే కొనుగోలు కేంద్రాల నుంచి మొక్కజొన్న తరలింపు చేపట్టాలి
- తగినంత హమాలీలను ఏర్పాటు చేసి నిల్వ ప్రక్రియ వేగవంతం చేయాలి
- రంగాపూర్ ఐజి గోదాంలో మొక్కజొన్న నిల్వ ఏర్పాట్లపై ప్రత్యేక పర్యవేక్షణ
- అప్పన్నపేట ఎస్.ఆర్.ఆర్ రైస్ మిల్, కన్నాల గణపతి ఇండస్ట్రీస్ పరిశీలించిన జిల్లా కలెక్టర్
- మొక్కజొన్న కొనుగోలు, రవాణా, నిల్వ ప్రక్రియలు సమన్వయంతో నిర్వహించాలి

**పెద్దపల్లి, ప్రతినిధి మే 12 ప్రజా జ్యోతి;**



జిల్లాలో ప్రభుత్వం మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేసిన మొక్కజొన్న నిల్వ కోసం ప్రస్తుతం అందుబాటులో ఉన్న గోదాములకు అదనంగా పెద్దపల్లి మండలం రంగాపూర్‌లో గల ఐజి గోదాంలో 5 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యాన్ని సిద్ధం చేసినట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ పెద్దపల్లి మండలంలోని రంగాపూర్‌లో గల ధాన్యం గోదాములను పరిశీలించారు. అనంతరం అప్పన్నపేటలోని ఎస్.ఆర్.ఆర్ రైస్ మిల్‌ను తనిఖీ చేశారు. అలాగే పాలకుర్తి మండలంలోని కన్నాలలో గల గణపతి ఇండస్ట్రీస్‌ను పరిశీలించి మొక్కజొన్న నిల్వ సామర్థ్యం, అందుబాటులో ఉన్న సదుపాయాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, రేపటి నుంచి పెద్దపల్లి జిల్లాలోని మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల నుంచి రంగాపూర్ ఐజి గోదాంకు మొక్కజొన్న తరలింపు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. నిల్వ ప్రక్రియలో ఎలాంటి అంతరాయం కలగకుండా తగినంత హమాలీలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. మొక్కజొన్న కొనుగోలు, రవాణా, నిల్వ ప్రక్రియలను సమన్వయంతో నిర్వహించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని తెలిపారు. గోదాముల వద్ద అవసరమైన సౌకర్యాలు కల్పించి నిల్వ ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. ఈ పర్యటనలో జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి, పాలకుర్తి తహసీల్దార్ సునీత, డీటీసీఎస్ మహేష్, రవీందర్ తదితరులు జిల్లా కలెక్టర్ వెంట పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ విద్య వారోత్సవాలు

**కొడిమ్యాల, మే 12 (ప్రజాజ్యోతి):**

ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం ఇంటర్ విద్య వారోత్సవాలను నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన స్థానిక సర్పంచ్ గడ్డం జీవన్ రెడ్డి అడ్మిషన్ల ప్రచార కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు ప్రైవేట్ కళాశాలలకు దీటుగా అడ్మిషన్ల కోసం ప్రచారం చేయడం అభినందనీయమన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ పి. గోపాల్ మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరం నుంచి ప్రభుత్వం విద్యార్థులకు అల్పాహారం, మధ్యాహ్న భోజన సౌకర్యం కల్పించడం సంతోషకరమన్నారు. ప్రభుత్వ కళాశాలలో అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని, పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు అడ్మిషన్లు తీసుకుని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మంగళవారం నుంచి కళాశాలలో అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభమైనట్లు తెలిపారు. కార్యక్రమంలో అధ్యాపకులు జయశీల,డా.పి తిరుపతి, నర్సయ్య, శ్యామ్ కుమార్, శ్రీకాంత్, కార్యాలయ సిబ్బంది ఎం.డి. బాబూమియా, విద్యార్థులు పాల్గొన్నారు.



## బుజునూరులో రైతు ముంగిట్లోకి శాస్త్రవేత్తలు

- సాగు ఖర్చులు తగ్గించుకోవాలని సూచన

**ఇల్లందకుంట, మే 12(ప్రజాజ్యోతి):**



తెలంగాణ ప్రభుత్వ 99 రోజుల యాక్షన్ ప్లాన్‌లో భాగంగా మండలంలోని బుజునూరు గ్రామంలో మంగళవారం "రైతు ముంగిట్లోకి శాస్త్రవేత్తలు" కార్యక్రమం నిర్వహించారు. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు రైతులతో ముఖాముఖి సమావేశమై వానాకాలం సాగుపై అవగాహన కల్పించారు. వ్యవసాయ అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. కె. రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ అధిక దిగుబడుల కోసం యూరియా, రసాయన ఎరువులను మోతాదుకు మించి వాడటం వల్ల సాగు ఖర్చులు పెరగడంతో పాటు నేల సారం దెబ్బతింటుందని తెలిపారు. మార్కెట్‌లో గిరాకీ ఉన్న వరి రకాలను సాగు చేయాలని రైతులకు సూచించారు. నీటిని పొదుపుగా వినియోగించడం, అవసరానికి తగ్గట్టే రసాయనాల వాడకం, పంట మార్పిడి విధానాలు పాటించడం ద్వారా రైతులు లాభాలు పొందవచ్చని వివరించారు. సేంద్రీయ సాగుపై దృష్టి పెట్టాలని సూచించారు.కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి ఎం.సూర్యనారాయణ, సర్పంచ్ శ్రీనివాస్, వ్యవసాయ విస్తరణాధికారి రాకేష్ తదితరులు పాల్గొన్నారు. రైతులు అడిగిన సందేహాలకు శాస్త్రవేత్తలు సమాధానాలు ఇచ్చారు.

## ఎడ్ల జోగిరెడ్డి అకాల మరణం పట్ల దిగ్భ్రాంతిని వ్యక్తం చేసిన కేంద్రమంత్రి

**తిమ్మాపూర్ మే 12 ( ప్రజాజ్యోతి ):-**



కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల కేంద్రానికి చెందిన బిజెపి సీనియర్ నాయకులు,మాజీ జెడ్పిటిసి ఎడ్ల జోగిరెడ్డి అకాల మరణం పట్ల కేంద్ర మంత్రి వర్యులు బండి సంజయ్ కుమార్ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు .ఎడ్ల జోగిరెడ్డి హైదరాబాదులోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సోమవారం రాత్రి మృతి చెందారు. తిమ్మాపూర్ మాజీ జెడ్పిటిసి ఎడ్ల భాగ్య భర్త ఎడ్ల జోగి రెడ్డి, గతంలో తిమ్మాపూర్ ఎంపీటీసీగా, తెలంగాణఉద్యమంలో ఎడ్ల జోగిరెడ్డి క్రియాశీలకంగా పనిచేశారుప్రస్తుతము తెలంగాణ ఉద్యమకారుల రాష్ట్ర నాయకునిగా, బిజెపి జిల్లా నాయకునిగా కొనసాగుతున్నారు. తిమ్మాపూర్ మండల ప్రజలకు సుపరిచితుడైన ఎడ్ల జోగి రెడ్డి గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధ పడుతున్నారు. గత రెండు రోజుల క్రితం ఎడ్ల జోగి రెడ్డి ఆరోగ్య పరిస్థితి విషమించడంతో కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం హైదరాబాద్ లోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ సోమవారం రాత్రి మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. ఎడ్ల జోగిరెడ్డి అకాల మరణం తిమ్మాపూర్ మండలంలో బీజేపీ పార్టీకి తీరని లోటు లాంటిది.వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని సంతాపం వ్యక్తం చేస్తున్నట్లు కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు.



## అంతర్జాతీయ నర్సుల దినోత్సవం.


**వేములవాడ,మే,12:ప్రజాజ్యోతి.**

ప్రపంచవ్యాప్తంగా సంవత్సరం మే 12వ తేదీన అంతర్జాతీయ నర్సుల దినోత్సవం జరుపుకుంటారు వైద్య రంగంలో కీలకమైన వృత్తి ఈ వృత్తికి గౌరవాన్ని హుందాతనాన్ని తీసుకొచ్చిన ఫ్లోరెన్స్ నైటింగేల్ పుట్టినరోజు సందర్భంగా ఈ రోజును అంతర్జాతీయ నర్సుల దినోత్సవం గా జరుపుకుంటారు ప్రజల ఆరోగ్య రక్షణ భద్రత విషయంలో నర్సుల అందించిన తోడ్పాటును గుర్తుంచుకొని ఈ దినోత్సవాన్నిజరుపుకుంటున్నాము ప్రపంచంలోనే ఎక్కడ హాస్పిటల్ ఉన్న డాక్టర్ల వద్ద మేల్ ఫిమేల్ నర్సులు ఉండవలసింది వాళ్ళు వారి సేవలు ఎక్కువగాఉంటాయి డాక్టర్లు అన్ని సేవలు చేయలేరు ప్రతి డాక్టర్ కింద వారి హాస్పిటల్ పేరు ప్రఖ్యాతలు సంపాదించిన కొరకు మేల్ ఫిమేల్ నర్సులను 24 గంటలు ఉండే విధంగా సేవలు చేసే విధంగాఏర్పాటు చేసుకొన్నా తరువాతనే హాస్పిటల్ పెట్టుకొంటారు ఆపరేషన్ చేసిన వారికి ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి అడ్మిట్ కాబడిన పేషెంట్లకు సేవలు చేయుటకు నర్సులను ఏర్పాటు చేస్తారు నర్సులు డాక్టర్ సూచించిన మందులను ఇంజక్షన్ ఇచ్చుటకు పట్టీలు కట్టుటకు ఇతర విషయాలలో వారిని వారి సేవలను ఉపయోగించుకుంటారు దానికి మూల్యం డబ్బుల రూపంలో చెల్లిస్తారు కానీ వారి సేవలు డబ్బులకు కన్నా ఎక్కువ విలువ కలిగినవి నిస్వార్థంగా నా నీ పర బెదం లేకుండా వారి డ్యూటీ ప్రకారం సమయానుకూలంగా రోగికి రోగం నివారణ కొరకు శా య శక్తుల ప్రయత్నిస్తారు వీరి సేవలను గుర్తించే ప్రపంచమంతటా ఈరోజును అంతర్జాతీయ నర్సుల దినోత్సవం జరుపుకొనుచున్నాము

## ఇల్లంతకుంట మండల ఫోరం సోషల్ మీడియా కన్వీనర్‌గా పుట్ట రాజు

**ఇల్లంతకుంట మే 12(ప్రజాజ్యోతి):**

ఇల్లంతకుంట మండల తెలంగాణ ఉద్యమకారుల ఫోరం సోషల్ మీడియా కన్వీనర్‌గా పుట్ట రాజును నియమించినట్లు ఫోరం నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి ఫోరం సెక్రెటరీ జనరల్ ఎక్కటి సంజీవరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై నియామక పత్రాన్ని అందజేశారు.కార్యక్రమంలో హుజూరాబాద్ కన్వీనర్ రమేష్ రెడ్డి, మండల అధ్యక్షులు రాజబాబు, మహిళా అధ్యక్షురాలు రమాదేవి, వర్కింగ్ ప్రెసిడెంట్ భూమిరెడ్డి, సర్పంచ్ శ్రీనివాస్, రాజీరు, సమ్మిరెడ్డి, రాజయ్య, మధుసూదన్ తదితరులు పాల్గొని పుట్ట రాజుకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పుట్ట రాజు మాట్లాడుతూ ఫోరం బలోపేతానికి, ఉద్యమకారుల సమస్యలను సోషల్ మీడియా ద్వారా ప్రజలకు చేరవేయడానికి కృషి చేస్తానన్నారు.





## ఇల్లందకుంటలో ఘనంగా హనుమాన్ దీక్ష విరమణ కార్యక్రమం

- **వేలాదిమంది భక్తులతో కళకళలాడిన సీతారామచంద్రస్వామి దేవస్థానం**

**ఇల్లందకుంట, మే 12(ప్రజాజ్యోతి):**

శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో హనుమాన్ జయంతి సందర్భంగా నిర్వహించిన హనుమాన్ స్వాముల దీక్ష విరమణ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. భక్తుల రద్దీతో ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక వాతావరణంలో మునిగిపోయాయి. తెల్లవారుజాము నుంచే భారీ సంఖ్యలో హనుమాన్ స్వాములు ఆలయానికి చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి మాలలను విరమించారు. సుమారు నాలుగు వేల మంది హనుమాన్ స్వాములు దీక్ష విరమణ చేసినట్లు దేవస్థానం అధికారులు తెలిపారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా దేవస్థానం ఆధ్వర్యంలో విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేపట్టారు. ఆలయ ప్రాంగణంలో తాగునీటి కోసం మినరల్ వాటర్ సదుపాయం కల్పించడంతో పాటు, కోనేరు వద్ద ప్రత్యేకంగా షవర్‌లను ఏర్పాటు చేసి స్వాములు స్నానాలు ఆచరించేలా చర్యలు తీసుకున్నారు. అలాగే భక్తుల రాకపోకలను దృష్టిలో ఉంచుకొని ప్రత్యేక క్యూలైన్లు, విశ్రాంతి ఏర్పాట్లు, పారిశుద్ధ్య చర్యలు చేపట్టడం విశేషం. కార్యక్రమం మొత్తం భక్తి శ్రద్ధల మధ్య ప్రశాంతంగా సాగింది. హనుమాన్ నామస్మరణలతో ఆలయ ప్రాంతం మార్మోగింది. ఈ కార్యక్రమంలో అర్చకులు శేషం వంశీధర్ ఆచార్యులు, ఎం. నవీన్ కుమార్ శర్మ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవస్థానం సిబ్బంది మల్లారెడ్డి, మోహన్, సురేందర్ తదితరులు ఏర్పాట్ల పర్యవేక్షణలో పాల్గొన్నారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడిందని దేవస్థానం కార్యనిర్వాహణాధికారి తెలిపారు.

## గంభీరావుపేటమోకు దెబ్బ గౌడ సంఘం మండల అధ్యక్షుడిగా ఎర్రం వేణుగోపాల్ గౌడ్ నియమించిన జిల్లా అధ్యక్షుడు లచ్చుల గారి శ్రీనివాస్ గౌడ్

**గంభీరావుపేట మే 12 ( ప్రజా జ్యోతి);**

గంభీరావుపేట మండలం మోకు దెబ్బ గౌడ సంఘం మండల అధ్యక్షుడుగా మంగళవారం ఎర్రం వేణుగోపాల్ గౌడ్ ను న మోకు దెబ్బ జిల్లా అధ్యక్షుడు లచ్చుల గారి శ్రీనివాస్ గౌడ్ నియమించారు. ఈరోజు నుండి గంభీరావుపేట మండల మోకు దెబ్బ గౌడ అధ్యక్షుడు గా నియమితులయ్యారని సంఘం కట్టుబాట్లకు కట్టుబడి ఉండాలని జిల్లా అధ్యక్షుడు లచ్చులగారి శ్రీనివాస్ గౌడ్ మండలాధ్యక్షుడు ని కోరారు. మండల అధ్యక్షుడు ఎర్రం వేణుగోపాల్ గౌడ్ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి నన్ను మండలాధ్యక్షుడుగా నియమించినందుకు జిల్లా అధ్యక్షుడు కి కృతజ్ఞతలు తెలిపారు.





# నగరపాలక సంస్థలో ముమ్మరంగా ఇంటింటి సర్వే.

- **డివిజన్ల వారీగా హౌజ్ నెంబర్ల నమోదు వివరాల సేకరణ.**
- **నగర పాలక సంస్థ కమీషనర్ ప్రఫుల్ దేశాయ్**


**కరీంనగర్ బ్యూరో, మే 12( ప్రజాజ్యోతి )**



కరీంనగర్ నరపాలక సంస్థ పరిధిలో జనాభా గణన ప్రక్రియ అత్యంత వేగంగా కొనసాగుతుందని కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ అన్నారు. 2027 జన గణనలో భాగంగా కరీంనగర్ నగరపాలక సంస్థ పరిదిలో డివిజన్ల వారిగా ఎన్యూమరేటర్లు, సూపర్ వైజర్లు క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ...గృహాల జాబితా నమోదు చేస్తూ... వివరాలు సేకరిస్తున్నారు. నగరంలోని ప్రతి డివిజన్‌ను ఇప్పటికే నిర్దిష్టమైన హౌజ్ లిస్టింగ్ బ్లాకులుగా విభజించి, సర్వేను క్రమబద్ధీకరించారు. ప్రతి బ్లాక్‌కు ఒక ఎన్యూమరేటర్‌ను కేటాయించి, ఆ పరిధిలోని ప్రతి నివాసాన్ని సర్వే చేసేలా చర్యలు చేపట్టారు. నగర వ్యాప్తంగా దాదాపు 666 ఎన్యూమరేషన్ బ్లాకులను ఏర్పాటు చేయడం జరిగింది. మొత్త 666 ఎన్యూమరేటర్లు, 111 మంది సూపర్ వైజర్లతో పాటు నగరపాలక సంస్థ అధికారులు సిబ్బంది కూడ జనాభా సర్వేలో పక్కా ప్రణాళికతో ముందుకు సాగుతున్నారు.ఈ సంధర్బంగా కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన 2027 జనాభా లెక్కింపుకు నగర ప్రజలు స్వచ్ఛందంగా సహకరించాలని పిలుపు నిచ్చారు. సర్వేలో భాగంగా ప్రస్తుతం ప్రభుత్వం నియమించిన ఎన్యూమరేటర్లు, సూపర్ వైజర్లు ఇంటింటికి తిరుగుతూ ఇంటి యజమాని వివరాలు, కుటుంబ సభ్యుల సంఖ్యను నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. సర్వే సమయంలో డివిజన్ల వారిగా ఇంటింటికి వచ్చిన ఎన్యూమరేటర్లు సూపర్ వైజర్లకు ప్రజలు సహకరించి మీ ఖచ్చితమైన వివరాలను అందించాలని పిలుపు నిచ్చారు. జన గణనలో ప్రస్తుతం ప్రతి ఇంటి తలుపుపై లేదా గోడపై విశిష్ట గుర్తింపు సంఖ్యను చాక్‌పీస్ లేదా స్టిక్కర్ల ద్వారా వేయడం జరుగుతుందని తెలిపారు. హౌజ్ లిస్టు బ్లాక్ సర్వే కొనసాగుతుందని ప్రజలు దానికి సహకరించాలని కోరారు. ఎన్యూమరేటర్లు సేకరిస్తున్న డేటాను సరిచూస్తూ, ఎక్కడా పొరపాట్లు జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామని తెలిపారు. నగరపాలక సంస్థ పరిదిలో స్వయంగా క్షేత్రస్థాయిలో సర్వే తీరును పరిశీలిస్తూ సిబ్బందికి దిశానిర్దేశం చేస్తున్నట్లు తెలిపారు. నగర అభివృద్ధి ప్రణాళికలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుకు ఈ సర్వే చాలా ముఖ్యం అన్నారు. ఇంటికి వచ్చే ఎన్యూమరేటర్లకు ప్రజలు సహకరించి, సరైన వివరాలు అందించి ఈ ప్రక్రియను విజయవంతం చేయాలని కమీషనర్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ అధికారులు వేణు, శ్రీధర్, తేజస్విని, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లకు విద్యుత్ సౌకర్యం కల్పన

రామగిరి, మే 12 (ప్రజాజ్యోతి) :



రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలోని ఇందిరమ్మ ఇళ్లకు విద్యుత్ సౌకర్యాల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చొరవ తీసుకున్నారు. గ్రామంలో ఎన్నో రోజులుగా కొనసాగుతున్న కరెంట్ సమస్యలను మాజీ జెడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి మంత్రి దృష్టికి తీసుకెళ్లగా, వెంటనే స్పందించిన మంత్రి సంబంధిత విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మంత్రి సూచనల మేరకు ఈడీ వెంకటరమణ, ఏఈ మహేందర్ రెడ్డి, లైన్‌మన్ శ్రీనివాస్ గ్రామాన్ని సందర్శించి ఇందిరమ్మ ఇళ్ల వద్ద పరిస్థితిని పరిశీలించారు. గ్రామానికి అవసరమైన కరెంట్ పోల్స్, వైర్లు, ట్రాన్స్‌ఫార్మర్ మంజూరు చేసి త్వరితగతిన ఎస్టిమేట్ పూర్తి చేసి పనులు ప్రారంభిస్తామని అధికారులు హామీ ఇచ్చారు. దీంతో విద్యుత్ సౌకర్యాల కోసం ఎదురుచూస్తున్న పేద కుటుంబాల్లో ఆనందం వ్యక్తమవుతోంది. ప్రజల సమస్యలపై వెంటనే స్పందించి పరిష్కార దిశగా చర్యలు తీసుకున్న మంత్రి శ్రీధర్ బాబు, సంబంధిత అధికారులకు మాజీ జెడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

## నామాపూర్ గ్రామంలో టీబి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం విజయవంతం

**ముస్తాబాద్, మే 12(ప్రజాజ్యోతి):**

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలంలోన నామాపూర్ గ్రామంలో ప్రజా పాలన ప్రగతిప్రణాళికలో భాగంగా టీబి ముక్త్ భారత్ అభియాన్ 100 రోజుల కార్యక్రమాన్ని నిర్వహించారు. హైరిస్క్ గ్రామాలలో చేపడుతున్న ప్రత్యేక ఎక్స్‌రే పరీక్షల కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ గరిమా అగర్వాల్ మరియు జిల్లా వైద్యాధికారి డా. రజిత ఆదేశాల మేరకు, డా. ఆఫీజ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని హైరిస్క్ వర్గాలకు చెందిన మొత్తం 94 మందికి ఛాతీ ఎక్స్‌రే పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో నామాపూర్ సర్పంచ్ మాదాసు అనిల్, ఉపసర్పంచ్ తాడేపు కొమురయ్య, హెచ్ఎస్ ప్రసాద్, టీబి సూపర్వైజర్లు మహిపాల్, జేత్య, ఎంఎల్‌హెచ్‌పీలు చి. రజిత, ప్రవళిక, ఎక్స్‌రే టెక్నీషియన్ బాలు, ఏఎన్ఎంలు జలంధ్ర, దేవిక మరియు ఆశా వర్కర్లు పాల్గొన్నారు. టీబి వ్యాధిని పూర్తిగా నిర్మూలించేందుకు ప్రభుత్వం చేపడుతున్న చర్యల్లో భాగంగా గ్రామస్థులు ఆరోగ్య పరీక్షలకు సహకరించాలని వైద్య సిబ్బంది కోరారు.



## అన్నపూర్ణమ్మ ఫౌండేషన్‌కు అండగా వడ్డెర సంఘం నాయకులు.. దినసరి సరుకులు, నగదు విరాళం అందజేత

**ముస్తాబాద్, మే 12( ప్రజా జ్యోతి ):**

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం గూడెం గ్రామంలోని అన్నపూర్ణమ్మ ఫౌండేషన్‌కు వడ్డెర సంఘం మండల అధ్యక్షులు ఒల్లెపు చందు దినసరి అవసరాల సరుకులను అందజేశారు. సుమారు రూ.7 వేల విలువైన నూనెలు, పప్పులు, ఇతర దినుసులను ఫౌండేషన్‌కు బహుకరించడంతో పాటు రూ.3 వేల నగదు సహాయాన్ని కూడా అందించారు. ఈ సందర్భంగా ఒల్లెపు చందు మాట్లాడుతూ, అన్నపూర్ణమ్మ ఫౌండేషన్ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని, భవిష్యత్తులో కూడా అవసరమైన సమయంలో తమవంతు సహాయం అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, ముస్తాబాద్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు భోంపెల్లి సురేందర్ రావు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మరియు మాజీ సెస్ డైరెక్టర్ కొమ్ము బాలయ్య, పార్టీ నాయకులు మెంగని మనోహర్, మాజీ ఉపసర్పంచ్ మరియు వార్డు సభ్యులు శాడా శ్రీనివాస్, మాజీ ఏఎంసీ డైరెక్టర్ కోలా పరశురాములు గౌడ్, ఒల్లెపు రవి తదితరులు పాల్గొన్నారు. అన్నపూర్ణమ్మ ఫౌండేషన్ సభ్యులు కుర్ర సావిత్రి, బొప్ప విజయలక్ష్మి, స్వరూప, విజయ, బొప్ప పద్మాలతలు ఒల్లెపు చందు కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.



# వేసవి జాగ్రత్తలు పాటిస్తూ ఉపాధి పనులు చేపట్టాలి

- **ఎంపీడీవో బద్రి.శైలజరాణ**

**రామగిరి, మే 12 (ప్రజాజ్యోతి) :**

రామగిరి మండలంలోని రామగిరి ఖిల్లా ప్రాంతంలో కొనసాగుతున్న ఈజీఎస్ పనులను ఎంపీడీవో బద్రి. శైలజ రాణి మంగళవారం రత్నాపూర్ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా పనుల పురోగతి, కార్మికుల హాజరు, మౌలిక సదుపాయాలను ఆమె సమీక్షించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. వేసవి తీవ్రత రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో కూలీలు తగిన జాగ్రత్తలు పాటిస్తూ పనులు నిర్వహించాలని సూచించిన ఆమె, తాగునీరు, నీడ, ప్రథమ చికిత్స సదుపాయాలు ప్రతి పనిస్థలంలో తప్పనిసరిగా అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. పనుల నాణ్యతలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని, ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల మేరకు పనులను వేగవంతంగా పూర్తి చేయాలని తెలిపారు. కూలీల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొంటూ, భద్రతా



చర్యలు తప్పనిసరిగా అమలు చేయాలని సూచించారు. అనంతరం కూలీలతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకుని పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఉపాధి ఏపీఎం వి. మౌనిక, టీఏ ఎం. అఖిల, ఫీల్డ్ అసిస్టెంట్ ఎస్. జ్యోతి కుమార్ పాల్గొన్నారు.

## మూడు సంవత్సరాల అనంతరం సీఎంఆర్ఎఫ్ చెక్కు అందించిన కాంగ్రెస్ నాయకులు

**ముస్తాబాద్, మే 12 ( ప్రజా జ్యోతి ):**

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం గూడూరు గ్రామంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిద్దుల బాలరాజు అవ్వ కి రూ.32,500 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేశారు. 2023 సంవత్సరంలోనే సిద్దుల బాలరాజు అవ్వ గారికి సీఎంఆర్ఎఫ్ చెక్కు మంజూరైనప్పటికీ, కొన్ని కారణాల వల్ల అది రిజెక్ట్ అయింది. ఈ విషయాన్ని గమనించిన గూడూరు గ్రామ శాఖ అధ్యక్షులు చాకలి బాబు , ముస్తాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఎల్లా బాల్‌రెడ్డి ప్రత్యేక దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై వెంటనే స్పందించిన ఎల్లా బాల్‌రెడ్డి సంబంధిత అధికారులతో మాట్లాడి, మళ్లీ సీఎంఆర్ఎఫ్ చెక్కు మంజూరు అయ్యేలా చర్యలు తీసుకున్నారు. చివరకు 2026 సంవత్సరంలో చెక్కు అందడంతో కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు చాకలి బాబు, గ్రామ ఉపాధ్యక్షులు పుల్లూరు మధు తదితరులు పాల్గొన్నారు.



## ముస్తాబాద్ మండలంలో బెల్ట్ షాప్ యజమానులపై బైండోవర్ చర్యలు

**ముస్తాబాద్, మే 12( ప్రజా జ్యోతి):**

ముస్తాబాద్ మండల పరిధిలో అక్రమంగా బెల్ట్ షాపులు నిర్వహిస్తున్న వారిపై పోలీసులు బైండోవర్ చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా చీకోడు గ్రామానికి చెందిన గున్నాల రమేష్ గౌడ్ (42), నామాపూర్ గ్రామానికి చెందిన జాలిగం రాజయ్య (66), యారపు రామస్వామి (49) లపై కేసులు నమోదు చేసి చర్యలు తీసుకున్నారు. ప్రజల శాంతి భద్రతలకు భంగం కలగకుండా ఉండేందుకు అక్రమ మద్యం విక్రయాలు, బెల్ట్ షాపుల నిర్వహణపై ప్రత్యేక నిఘా కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఇకపై ఎవరైనా అక్రమంగా బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.



## సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారానికి ఐఎన్‌టీయూసీ కట్టుబడి ఉంది

- **ఐఎన్‌టీయూసీ అధ్యక్షుడు కోట. రవీందర్ రెడ్డి**

**రామగిరి, మే 12 (ప్రజాజ్యోతి) :**

సింగరేణి కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ఐఎన్‌టీయూసీ నిరంతరం కృషి చేస్తోందని అర్జీ3 ఉపాధ్యక్షులు కోట రవీందర్ రెడ్డి తెలిపారు. ఐఎన్‌టీయూసీ సెక్రటరీ జనరల్ బి.జనక్ ప్రసాద్ నాయకత్వంలో రాష్ట్ర మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, సింగరేణి సీ&ఎండీని కలిసి కార్మికుల సమస్యలపై వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కార్మికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, సంస్థ అభివృద్ధి, బొగ్గు ఉత్పత్తి తగ్గుదల, కొత్త గనుల ప్రారంభం, కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు, పెరెక్స్‌పై ఐటీ చెల్లింపులు, సంతింటికల సమస్యలు తదితర అంశాలను సుదీర్ఘంగా చర్చించినట్లు పేర్కొన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మెడికల్ బోర్డు వ్యవహారంలో జరిగిన అవకతవకలను ప్రస్తావిస్తూ, అన్ఫిట్ పేరుతో కార్మికుల నుంచి లక్షల రూపాయలు వసూలు చేసిన పరిస్థితులు మళ్లీ పునరావృతం కాకుండా పారదర్శకంగా వ్యవస్థ కొనసాగించాలని కోరినట్లు తెలిపారు. కాంట్రాక్ట్ కార్మికులకు వేజెస్ అమలు చేయాలని జనక్ ప్రసాద్ కోరగా,




ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సమక్షంలో రాష్ట్ర మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, గడ్డం వివేక్ ఆధ్వర్యంలో చర్చలు కొనసాగినట్లు వెల్లడించారు. సింగరేణి సమస్యల పరిష్కారం కోసం త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రులతో సమావేశం ఏర్పాటు చేయాలని కోరినట్లు తెలిపారు. త్వరలోనే సమస్యల పరిష్కారానికి మార్గం సుగమం అవుతుందని, కార్మికులు ఎలాంటి ఆందోళన చెందవద్దని కోట రవీందర్ రెడ్డి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కేంద్ర కమిటీ సభ్యులు వుయ్యాల కుమారస్వామి, జీఎం కమిటీ సభ్యులు ఎల్లంకి రావు, పిట్ కార్యదర్శులు రామిడ్ల మనోహర్, కెఎన్ చారి, ఎనగందుల సదానందం, రెసిడెంటల్ కమిటీ సభ్యులు బుద్దె సదానందం, సోషల్ మీడియా ఇంచార్జి మేకల మారుతి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## హిందూ ఏక్తాయాత్రకు భారీ గా తరలి వెళ్లిన వేములవాడ బిజెపి నాయకులు

**వేములవాడ,మే,12:ప్రజాజ్యోతి.**

వేములవాడ పట్టణం నుండి మంగళవారం రోజున బండి సంజయ్ నిర్వహించ తలపెట్టిన హిందూ ఎక్తా యాత్ర కు వేములవాడ బీజేపీ శ్రేణులు తరలి వెళ్ళినాయి ఈ సందర్భంగా పట్టణ అధ్య క్షులు రాపల్లి శ్రీధర్ మాట్లాడుతూ కరీంనగర్లో 16 సంవత్సరాల క్రితం బండి సంజయ్ ఒక కరీంనగర్ కార్పొరేటర్ గా ఉన్నప్పటినుండి హిందువులని ఏకం చేయాలని గొప్ప ఉద్దేశంతో బండి సంజయ్ ప్రారంభించిన హిందూ ఏక్ తా యాత్ర ప్రారం భించారు అట్టి కార్యక్రమంకు వేములవాడ నుండి పెద్ద ఎత్తున బీజేపీ నాయకులు తరలి వెళ్లడం జరిగిందని అన్నారు హిందువులు అందరం కూడా ఐక్యంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు రేగుల మల్లికార్జున్ మాట్లాడుతూ హిం దూ జాగృతి కొరకు ఏర్పాటు చేసిన హిందూ ఎక్తా యాత్ర బండి సంజయ్ సారథ్యం లో 16 ఏళ్లు గడుస్తున్న సందర్భంగా వేములవాడపట్టణఅధ్యక్షులు రాపల్లి శ్రీధర్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున బయలుదేరడం సంతో షంగా ఉందనిఅన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు సంటి మ హేష్ కోల కృష్ణ స్వామి మహంకాళి శ్రీను చిక్కుడు వాసం మల్లేశం బోనాల శివ అన్నం నరసయ్య ఖడ్గం శ్రీనివాస్ కోట్లొల్ల సాయి నేరెళ్ల సాయి కిరణ్ శ్రీనివాస్ చిట్యాల రాజు నాయకలు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివెళ్లారు



## దుమలలో అప్పుల బాధతో అటో యజమాని బలవర్మరణం.....

- **తండ్రి పెద్దకర్మ రోజే విషాద సంఘటన....**

**ఎల్లారెడ్డిపేట మే 14 (ప్రజా జ్యోతి )**



ఎల్లారెడ్డిపేట మండలం దోమల గ్రామానికి చెందిన పాముల భాస్కర్ గౌడ్ 45 ఆటో యజమా ఉరివేసుకుని బలవన్ మరణం చెందాడు. తండ్రి అయిదు రోజుల క్రితం అనారోగ్యంతో ఆయన పెద్దకర్మ రోజున తండ్రి మరణాన్ని జీర్ణించుకోలేని కుమారుడు ఆర్థిక ఇబ్బందులతోడు కావడం కలత చెంది అదేరోజు సాయంత్రం గ్రామ శివారులో ఒక పొలం గట్టు వద్ద చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మకు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పొలాలకు వెళ్లిన రైతులు భాస్కర్ మృతదేహాన్ని చూసి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. తండ్రి కొడుకులు మరణంతో గ్రామంలో తీవ్ర విషాదఛాయలు అలుమోకున్నాయి భార్య ఇద్దరు కూతుళ్లు ఒక కొడుకు ఉన్నాడు. ఆటో నడుపుకుంటూ జీవిస్తున్న భాస్కర్ కుటుంబ పోషణ భారంగా మారడంతో జీవితం పై విరక్తిచెందినట్టుగా గ్రామస్తులు తెలిపారు .ఎల్లారెడ్డిపేట ఎస్సై రాహుల్ రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## హనుమాన్ భక్తుల సేవలో మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్

**వేములవాడ,మే,12:ప్రజాజ్యోతి.**

వేములవాడ పట్టణం లో హనుమాన్ జయంతి సందర్భంగా కొండగట్టు కు పాదయాత్ర చేసే హనుమాన్ భక్తులకు మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్. ఆధ్వర్యంలో రెండు రోజులపాటు నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా రెండు రోజులుగా సోమవారం రోజున మంగళవారంరోజున పాదయాత్ర చేసే భక్తులకు మ్యాంగో జ్యూస్ మరియు చల్లని నీరు అందించ డం జరిగిందని నేడు హనుమాన్ జయంతి సందర్భంగా భక్తులకు అరటిపండ్లు చల్లని మినరల్ వాటర్ దాతల



సహకారంతో అందజేయడం జరిగిందని ట్రస్టు నిర్వాహకులు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ట్రస్ట్ నిర్వాహకు లు మధు మ హేష్ ట్రస్ట్ సభ్యులు డాక్టర్ బెజ్జంకి రవీందర్ మహమ్మద్ అబ్దుల్ రఫీక్ నంది సాయికు మార్ పసుల శ్రీనివాస్ మధు కవిత లక్ష్మణ్ బసవరాజు తదితరులు పాల్గొన్నారు

# బండి సంజయ్ కీ నీతి నిజాయితీ ఉంటే తన కుమారుణ్ణి పోలీసుల కు అప్పగించాలి

- బండి సంజయ్ మంత్రి పదవికి రాజీనామా చేయాలి
- జి.వి. రామకృష్ణారావు, రసమయి బాలకిషన్

**కరీంనగర్ టౌన్, మే 12( ప్రజాజ్యోతి )**



కరీంనగర్ పట్టణంలో నిర్వహించిన మీడియా సమావేశంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు జి.వి. రామకృష్ణారావు, మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కుమారుడు బండి భగీరథ్‌పై నమోదైన పోక్సో కేసుపై తీవ్ర విమర్శలు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారిన ఈ కేసులో ఇప్పటివరకు అరెస్ట్ ఎందుకు జరగలేదని వారు ప్రశ్నించారు. పోలీసులు పరారీలో ఉన్నాడని చెబుతున్నప్పటికీ రాష్ట్ర ఇంటెలిజెన్స్, ఐబీ, స్పెషల్ బ్రాంచ్ వంటి వ్యవస్థలు ఏమి చేస్తున్నాయని నిలదీశారు. సాధారణ వ్యక్తిపై ఇలాంటి కేసు నమోదైతే వెంటనే అరెస్ట్ చేసే పోలీసులు, కేంద్ర మంత్రికుమారుడికి మాత్రం ప్రత్యేక సౌకర్యాలు కల్పిస్తున్నారా అని ప్రశ్నించారు.పోక్సో వంటి సున్నితమైన కేసులో ప్రత్యేక అధికారిని నియమించడం వెనుక ఉద్దేశ్యం ఏమిటో ప్రభుత్వం ప్రజలకు స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. ఇదే విధానం ఇతర పోక్సో కేసుల్లోనూ అమలు చేస్తున్నారా? బండి సంజయ్ కుటుంబానికి ప్రత్యేక రక్షణ కల్పిస్తున్నారా? అని ప్రశ్నించారు. చట్టం ముందు అందరూ సమానమని, ఎవరైనా నేరం చేస్తే చట్టప్రకారం చర్యలు తప్పవని పేర్కొన్నారు. ఈ కేసులో ఏర్పాటు చేసిన సిట్ నిజాలను బయటపెట్టడానికా లేక కేసును బలహీనపరచడానికా అన్న అనుమానాలు ప్రజల్లో ఉన్నాయని అన్నారు. పోక్సో చట్టంలోని సెక్షన్ 19 ప్రకారం సమాచారం దాచిపెట్టిన వారిపై కూడా చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని, ఈ కేసులో బండి సంజయ్ మరియు వారి పీఆర్‌వోపై కూడా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పూర్తి స్థాయి దర్యాప్తు జరిపి బాధ్యులందరిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. "హనీ ట్రాప్"గా మలచే ప్రయత్నం జరుగుతోందని ఆరోపిస్తూ, రూ.50 వేల నగదు తీసుకెళ్లిందంటూ టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడం ద్వారా అసలు కేసును మళ్లించే ప్రయత్నం జరుగుతోందన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ బహిరంగ సభలో "నేను ఫామ్ హౌస్‌లో పడుకునే ఎలుకను కాదు" అంటూ బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలను ఖండించిన వారు, ప్రతి అంశాన్ని మాజీ ముఖ్యమంత్రి కే. చంద్రశేఖర్ రావుతో ముడిపెట్టడం బండి సంజయ్ అలవాటుగా మారిందని విమర్శించారు. "కేసీఆర్ ఎలుక కాదు... సింహం. ఆయన బయటకు వస్తే సింహంలా గర్జిస్తారు" అంటూ వ్యాఖ్యానించిన వారు, జగిత్యాల సభ తర్వాత బీజేపీ నాయకుల్లో భయం మొదలైందన్నారు. భవిష్యత్తులో కేసీఆర్ పేరును ఇలాంటి విషయాల్లో లాగొద్దని హెచ్చరించారు. "భారతీయ జనతా పార్టీ ప్రతిష్టకు మచ్చ తేవను" అని గతంలో ప్రకటించిన బండి సంజయ్, ఇప్పుడు తన కుమారుడిని ఎందుకు దాచిపెడుతున్నారని ప్రశ్నించారు. తన కుమారుడిని వెంటనే బయటకు తీసుకువచ్చి పోలీసుల ఎదుట లొంగిపోవాలని, పూర్తి క్లీన్ చిట్ వచ్చే వరకు కేంద్ర మంత్రిపదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఫార్మ్ హౌస్, డ్రగ్స్ అంశాలపై తరచూ కేసీఆర్, కే. తారక రామారావుపై ఆరోపణలు చేసిన బండి సంజయ్, ఇప్పుడు తన కుటుంబంపై వస్తున్న ఆరోపణలకు సమాధానం చెప్పాలని అన్నారు. కేసీఆర్ నిర్మించుకున్న ఫార్మ్ హౌస్ చట్టబద్ధంగా కొనుగోలు చేసిన భూమిలోనే నిర్మించుకున్నారని స్పష్టం చేశారు. గతంలో కేటీఆర్‌పై చేసిన డ్రగ్స్ ఆరోపణలు ఎప్పుడూ నిరూపించలేదని, ఇప్పుడు మాత్రం బండి సంజయ్ కుటుంబంపై వస్తున్న ఆరోపణలు ప్రజల్లో అనుమానాలు కలిగిస్తున్నాయని విమర్శించారు. "కర్మ సిద్ధాంతం తిరిగి వస్తుంది. నిన్న మీరు కేటీఆర్‌ను లక్ష్యంగా చేసుకుని మాట్లాడితే, ఈరోజు అదే ప్రశ్నలు మీ ఇంటి ముందు నిలబడ్డాయి" అని వ్యాఖ్యానించారు. హనుమాన్ జయంతి సందర్భంగా మాట్లాడుతూ, ఆంజనేయస్వామి ధర్మం, వినయం, నైతిక విలువలకు ప్రతీక అని పేర్కొన్నారు. అలాంటి పవిత్రమైన రోజున రాజకీయ ద్వేష ప్రసంగాలు చేయడం సరికాదని అన్నారు. ధర్మం, సంస్కృతి గురించి మాట్లాడే వారు ముందుగా తమ కుటుంబాల్లో ఆ విలువలను ఆచరించాలని సూచించారు. చివరిగా, "నిజంగా నిజాయితీ ఉంటే తన కుమారుడిని వెంటనే పోలీసుల ఎదుట హాజరు పరిచి విచారణకు పూర్తి సహకారం అందించాలి. లేకపోతే ప్రజాస్వామ్య పద్ధతిలో బీజేపీని, బండి సంజయ్‌ను ప్రశ్నించడం కొనసాగిస్తాం" అని హెచ్చరించారు.



## హనుమాన్ జయంతి ప్రత్యేక పూజల్లో పాల్గొన్న డీసీసీ కార్యదర్శి బుద్ధార్తి బుచ్చన్న పటేల్

**రామగిరి, మే 12 (ప్రజాజ్యోతి) :**

హనుమాన్ జయంతి పర్వదినాన్ని పురస్కరించుకుని రామగిరి మండలంలోని బుధవారం పేట గ్రామంలోని శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో డీసీసీ కార్యదర్శి బుద్ధార్తి బుచ్చన్న పటేల్ ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయ అర్చకులు వేదమంత్రోచ్చారణల మధ్య నిర్వహించిన ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు, పూజా కార్యక్రమాల్లో బుద్ధార్తి బుచ్చన్న పటేల్, గ్రామ ఉపసర్పంచ్ బుద్ధార్తి విజయ దంపతులు భక్తిశ్రద్ధలతో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా మంథని నియోజకవర్గ ప్రజలందరికీ హనుమాన్ జయంతి శుభాకాంక్షలు తెలియజేసిన ఆయన, ప్రజలు సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని శ్రీ అభయాంజనేయ స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కన్నూరి రవీందర్, మాటేటి శ్రీనివాస్, గ్రామ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## భవన నిర్మాణాల నాణ్యత విషయంలో రాజీ పడొద్దు: పుల్కం రాజు

- నిలిచిపోయిన భవన నిర్మాణ పనులను యుద్ధ ప్రతిపాదికన పూర్తి చేయాలి

**వేములవాడ,మే,12:ప్రజాజ్యోతి.**

రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు పట్టణంలోని వివిధ వార్డులలో పెండింగ్‌లో ఉన్న కుల సంఘాల భవన నిర్మాణ పనులను వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ఆయా భవన నిర్మాణాల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. మున్సిపల్ ఇన్చార్జి కమిషనర్ సంపత్ రెడ్డి, మున్సిపల్ ఏఈ అనన్యలతో కలిసి పర్యటించిన చైర్మన్, నిర్మాణంలో ఉన్న భవనాల నాణ్యత విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడకూడదని అధికారులను ఆదేశించారు. చాలా కాలంగా నిలిచిపోయిన భవన పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి, ఆయా కుల సంఘాలకు అందుబాటులోకి తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రత్యేక చొరవతో నిధుల కొరత లేకుండా చూస్తున్నామని, ఏవైనా సాంకేతిక ఇబ్బందులు ఉంటే వెంటనే పరిష్కరించి పనులు వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. మున్సిపల్ అధికారులు పనుల పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, కాంట్రాక్టర్లు నిర్దేశించిన గడువులోగా పనులను పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ప్రభుత్వ భవనాలు ప్రజలకు, ఆయా వర్గాల అభివృద్ధికి చిహ్నాలని, అందుకే వీటి నిర్మాణంలో అత్యుత్తమ ప్రమాణాలు పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి కమిషనర్ సంపత్ రెడ్డి, ఏ.ఈ అనన్య, కౌన్సిలర్లు, వివిధ కుల సంఘాల ప్రతినిధులు, మున్సిపల్ సిబ్బంది మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.



## కేంద్ర సహాయ మంత్రి కుమారున్ని వెంటనే అరెస్టు చేయాలి

- తంగళ్ళపల్లి మండల బీఆర్ఎస్ నాయకుల డిమాండ్

**తంగళ్ళపల్లి మే 12(ప్రజా జ్యోతి)**



తంగళ్ళపల్లి మండల కేంద్రంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి,కరీంనగర్ ఎంపీ. బండి సంజయ్ కుమార్ కుమారుడు సాయి భగీరథను వెంటనే అరెస్టు చేయాలని మండల బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ప్రెస్ మీట్‌లో వారు మాట్లాడుతూ ఈ డిమాండ్‌ను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గజబింకార్ రాజన్న,తంగళ్ళపల్లి పట్టణ అధ్యక్షుడు బండి జగన్,మాజీ జెడ్పిటిసి కోడి అంతయ్య,పడిగెల రాజు,ప్యాక్స్ వైస్ చైర్మన్ ఎగుమామిడి వెంకట రమణారెడ్డి,కందుకూరి రాములు,అడ్డగట్ల భాస్కర్,నేరెళ్ళ అనిల్,రమణ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ

**ఎండపల్లి, మే 12,ప్రజా జ్యోతి**



ఎండపల్లి మండలం శానబండ గ్రామంలో పనిచేస్తున్న ఉపాధి హామీ కూలీలకు గ్రామ సర్పంచ్ గాదం భాస్కర్ , ఆధ్వర్యంలో మంగళవారం ఓఆర్ఎస్ ప్యాకెట్లు, పంపిణీ చేశారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్న నేపథ్యంలో కూలీలు వడదెబ్బకు గురి కాకుండా ఈ కార్యక్రమం చేపట్టారు. ఎండ వేడిమి నుంచి తట్టుకోవడానికి తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మారుతి,ఉప సర్పంచ్ రజిత వార్డ్ సభ్యులు గాధం శ్రవణ్ ఆశ వర్కర్ విజయ సీనియర్ మెట్ తేజ, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు

## ప్రజా సంక్షేమ మే ప్రభుత్వ ధ్యేయం

**శంకరపట్నం: మే 12( ప్రజా జ్యోతి)**

కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలంలో రైతు వేదికలో మంగళవారం మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ సీఎంఆర్ ఎఫ్ కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు ప్రభుత్వం ఇప్పటివరకు 25 దఫలలో సిఎంఆర్ఎఫ్ కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను అందజేసినట్లు తెలిపారు పేద మధ్య తరగతి వర్గాల ప్రజలకు ఈ సహాయం భారీ ఊరటగా ఉంటుందన్నారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సురేఖ ఎంపీ ఓ ప్రభాకర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బసవయ్య గౌడ్ మాజీ జెడ్పిటిసి బత్తిని శ్రీనివాస్ గౌడ్ సర్పంచులు ఉప సర్పంచ్లు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు



## శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయంలో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

**తిమ్మాపూర్ మే 12 ( ప్రజాజ్యోతి ) :-**

కరీంనగర్ నగరపాలక సంస్థ 8వ డివిజన్ అలుగునూర్ పరిధిలోని శ్రీ వెంకటేశ్వర కాలనీలో గల శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయంలో హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వేద పండితులు తిరునగరి వెంకటాద్రి స్వామి, హర్షవర్ధన్ స్వామి ల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, అభిషేకం కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. హనుమాన్ జన్మ దినోత్సవము సందర్భంగా ఆలయానికి భారీ ఎత్తున భక్తులు తరలివచ్చారు. పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న భక్తులకు ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు చిందం నరసయ్య ,గడప శేఖర్, సిరిపురం శ్రీనివాస్,సల్ల మల్లేశం,బుట్లకరుణాకర్, రాజేంద్రప్రసాద్, రాజిరెడ్డి, సుధాకర్ రెడ్డి, మృత్యుంజయం,కొట్టాల శ్రీనివాస్, చిందం అంజి, చిందం మహేష్ లతోపాటు కాలనీ ప్రజలు, మహిళా భక్తులు పాల్గొన్నారు.



## విలాసాగర్‌లో సర్పంచ్‌కు గంగపుత్ర సంక్షేమ సంఘం సన్మానం

**బోయినిపల్లి, మే 12 (ప్రజా జ్యోతి):**

బోయినిపల్లి మండలం విలాసాగర్ గ్రామంలో గంగపుత్ర (బెస్త) సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ ఏనుగుల కనకయ్యకు ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించారు ,గ్రామ అభివృద్ధికి ఆయన చేస్తున్న కృషిని అభినందిస్తూ సంఘ సభ్యులు శాలువాతో సన్మానించారు,ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు నారాల ఆంజనేయులు మాట్లాడుతూ, సర్పంచ్ ఏనుగుల కనకయ్య గ్రామాభివృద్ధిలో చురుకుగా పాల్గొంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని కొనియాడారు,గ్రామ ప్రగతికి ఆయన చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు,ఈ కార్యక్రమంలో సాన మునిరాజు, సాన పరశురాము,సాన ప్రవీణ్ కుమార్,గౌతమ్ కుమార్,సుధాకర్, శ్రావణ్,గడప ప్రవీణ్,సాన కనకరాజు,సాన సురేందర్,సాన చిన్న పరశురాము, అనంతరం సర్పంచ్ కనకయ్య, సంఘ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.



# వేములవాడ సమగ్రాభివృద్ధే ధ్యేయం

- **క్షేత్రస్థాయిలో మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు పర్యటన.**

**వేములవాడ,మే,12:ప్రజాజ్యోతి.**

ప్రజల ముంగిటకే పాలన: 99 రోజుల ప్రణాళికతో వార్డుల్లో సమస్యల గుర్తింపు వేములవాడ ప్రజలకు తీరనున్న తాగునీటి కష్టాలు: మూలవాగు పంప్ హౌస్ పునరుద్ధరణకు గ్రీన్ సిగ్నల్ఆదర్శ పట్టణంగా వేములవాడ ప్రభుత్వ విప్ శ్రీనివాస్ సహకారంతోఅభివృద్ధిపనులవేగవంతం మున్సిపాలిటీలో 'పట్టణ ప్రగతి' పరుగు: విద్యుత్,డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి చైర్మన్ కసరత్తురాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన '99 రోజుల పట్టణ ప్రగతి' ప్రణాళికలో భాగంగా వేములవాడ మున్సిపల్ పరిధిలో అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, ఇన్చార్జి కమిషనర్ సంపత్ రెడ్డి మరియు స్థానిక కౌన్సిలర్లతో కలిసి పట్టణంలోని పలు వార్డుల్లో క్షేత్రస్థాయి పర్యటన నిర్వహించారు. ప్రధానంగా పట్టణాన్ని పట్టిపీడిస్తున్న డ్రైనేజీ వ్యవస్థ, తాగునీటి సరఫరా మరియు ప్రమాదకరంగా వేలాడుతున్న విద్యుత్ తీగలు వంటి దీర్ఘకాలిక సమస్యలను వారు స్వయంగా పరిశీలించారు. ప్రతి గల్లీలో సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ, ప్రభుత్వ విప్ మరియు స్థానిక శాసనసభ్యులు శ్రీనివాస్ పూర్తి సహకారంతో వేములవాడ క్షేత్రాన్ని అన్ని రంగాల్లో ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. పట్టణ సర్వతోముఖాభివృద్ధికి నిధుల కొరత లేకుండా చూస్తామని, ఈ క్రమంలో ప్రజలు కూడా స్వచ్ఛందంగా సహకరించి అభివృద్ధి పనుల్లో భాగస్వాములు కావాలని ఆయన కోరారు. ముఖ్యంగా పారిశుధ్యం మెరుగుపరచడం మరియు మౌలిక సదుపాయాల కల్పనలో వేగం పెంచుతామని భరోసా ఇచ్చారు. రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని పట్టణంలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు చైర్మన్ తెలిపారు. ఇందులో భాగంగా రెండవ బైపాస్ రోడ్డులోని మూలవాగు సమీపంలో ఉన్న పంప్ హౌస్‌ను ఆయన పరిశీలించా



రు. ప్రస్తుతం నిరుపయోగంగా ఉన్న పంపులకు వెంటనే మరమ్మతులు చేయించి, వాటిని పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ఈ పంప్ హౌస్ పునరుద్ధరణ ద్వారా పట్టణ ప్రజలకు తాగునీటి కష్టాలు తీరుతాయని, వేసవిలో కూడా నిరంతరాయంగా నీటి సరఫరా చేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని ఆయన ఆకాంక్షించారు. ఈ పర్యటనలో ఇన్చార్జి కమిషనర్ సంపత్ రెడ్డి, కౌన్సిలర్లు, ఏఈ అనన్య, సిబ్బంది మరియు స్థానిక నేతలు పాల్గొన్నారు.

# బాధితులు ఇచ్చే ఫిర్యాదుల పై తక్షణమే స్పందించాలి.

**వేములవాడ,మే,12:ప్రజాజ్యోతి.**

పోలీస్‌స్టేషన్‌పరిధిలోనిరౌడీహిస్టరీషీటర్లపైప్రత్యేకనిఘా వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ చేసినారు జిల్లా ఎస్పీబాధితులు ఇచ్చే ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే తెలిపారు.మంగళవారం రోజున వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ చేసి స్టేషన్ పరిధిలో నమోదవుతున్న కేసుల వివరాలు, రికార్డులను సమగ్రంగా పరిశీలించి ,కేసుల దర్యాప్తులో ఎటువంటి అలసత్వం ప్రదర్శించకుండా,పెండింగ్‌లో ఉన్న కేసులను వేగవంతంగా పూర్తి చేసి,చట్టపరంగా నిందితులకు శిక్ష పడేలా కృషి చేయాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీ షీటర్లపై,అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై నిఘాను కఠినతరం చేసి,వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలన్నారు. శాంతి భద్రతలకు భంగం కలిగించే వారిపై కఠిన చర్యలుతీసుకుంటూసమగ్రభద్రతనుపరిరక్షించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. రానున్న బక్రీద్ పండుగ సందర్భంగా స్టేషన్ పరిధిలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా కట్టుదిట్టమైన భద్రత చర్యలు చేపట్టాలని సూచించారు. స్టేషన్ పరిధిలో తరచూ వాహనాల తనిఖీలు నిర్వహిస్తూ పశువుల అక్రమ రవాణాను అరికట్టేందుకుప్రత్యేకనిఘాఏర్పాటుచేయాలనిఆదేశించారు. విజిబుల్ పోలీసింగ్‌లో భాగంగా అధికారులు గ్రామాలను నిరంతరం సందర్శిస్తూ ప్రజలతో మమేకమై సైబర్ నేరాలపై అవగాహన కల్పించాలన్నారు. రోడ్డు భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని,వాహనదారులకు హెల్మెట్,సీట్ బెల్ట్ వినియోగం,మద్యం సేవించి వాహనం నడపడం వల్ల కలిగే అనర్థాలు, మైనర్ డ్రైవింగ్ లపై అవగాహన కల్పించాలని ఆదేశించారు. ప్రజలకు నేరాల నియంత్రణలో సీసీ కెమెరాల ప్రాముఖ్య



తను వివరిస్తూ సీసీ కెమెరాల ఏర్పాటులో ప్రజలను, వ్యాపారస్తులను, ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేస్తూ సీసీ కెమెరాల ఏర్పాటుకు కృషి చేయాలని అన్నారు. పోలీస్‌స్టేషన్పరిధిలోగంజాయి,జూదం లాంటి అసాంఘిక కార్య కలాపాలకు అరికట్టేందుకు ముం దస్తు చర్యలు తీసుకోవాలని తెలి పారు. ఎస్పీ వెంట డిఎస్పీ శ్రీనివాసు లు,సి.ఐ శ్రీనివాస్, ఎస్.ఐ వెంక ట్రాజం,సిబ్బంది ఉన్నారు.

## ఆర్అండ్ఆర్ కాలనీ డ్రైనేజీ ముంపు పొలాలను పరిశీలించిన ఎంపీడీవో

**రామగిరి, మే 12 (ప్రజాజ్యోతి)**



రామగిరి మండలంలోని రత్నాపూర్ ప్రాంతంలో సింగరేణి ఆర్అండ్ఆర్ కాలనీ డ్రైనేజీ వాటర్ వల్ల పంటపొలాలకు నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తూ, ఈ నెల 4న మంథని ఆర్డీవో కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో రైతులు ఫిర్యాదు చేయగా, మంగళవారం ఎంపీడీవో బ్ద్రి శైలజ రాణి సంఘటన స్థలాన్ని పరిశీలించారు. రాంనగర్, సీటూ క్వార్టర్స్, పాత లద్నాపూర్ ప్లాట్స్, కొత్త ప్లాట్స్ ప్రాంతాల నుంచి వచ్చే డ్రైనేజీ వాటర్‌ను రత్నాపూర్ ప్రభుత్వ పాఠశాల సమీపానికి మళ్లించేలా సింగరేణి సంస్థ టెండర్ పనులు చేపట్టడంతో కింద ఉన్న పంటపొలాలకు ముప్పు వాటిల్లుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. పరిశీలనలో గ్రామ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీ రావు, గ్రామ కార్యదర్శి సంతోష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో శైలజ రాణి మాట్లాడుతూ పై ప్రాంతాల నుంచి వచ్చే డ్రైనేజీ వాటర్‌తో వ్యవసాయ భూములకు నష్టం జరిగే అవకాశం ఉందని, సమస్యను పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి అవసరమైన మేరకు భూమి సేకరణ చేసి సింగరేణి సంస్థతో సమగ్ర డ్రైనేజీ నిర్మాణం చేపట్టేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## నీటి ఎద్దడి నివారణకు చర్యలు

**రామగిరి, మే 12 (ప్రజాజ్యోతి) :**

గ్రామాల్లో నీటి ఎద్దడి సమస్య నివారణకు పూర్తి స్థాయిలో చర్యలు తీసుకుంటున్నామని మంథని ఆర్డబ్ల్యూఎస్ డీఈ దాసరి రాజ్‌కుమార్ తెలిపారు. రత్నాపూర్ గ్రామం రాంనగర్ పోచమ్మ ప్రాంతంలో కాలనీ వాసులు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యను స్థానిక సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీ రావు ఆయన దృష్టికి తీసుకెళ్లడంతో మంగళవారం ప్రాంతాన్ని పరిశీలించారు. మండల పరిషత్ నిధులతో కొత్త పైప్‌లైన్ నిర్మాణానికి ప్రతిపాదనలు పంపినట్లు ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీ రావు, ఏఈ మర్రి శృతి, ఉప సర్పంచ్ భాద్రపు ప్రవళిక ప్రశాంత్, వార్డ్ సభ్యులు అల్లి రమేష్, బత్తిని ప్రశాంత్, పున్నం మనితేజ తదితరులు పాల్గొన్నారు.





# మెడికవర్ ఆసుపత్రిలో ఘనంగా నర్సింగ్ డే వేడుకలు

- ప్రముఖ ఫిజీషియన్ డాక్టర్ శ్రీలక్ష్మి

**కరీంనగర్ టౌన్ మే 12 (ప్రజా జ్యోతి )**

నర్సులు తమ వృత్తిని ఉద్యోగంగా కాకుండా సేవగా భావించినప్పుడే గుర్తింపు వస్తుందని ప్రముఖ ఫిజీషియన్ డాక్టర్ శ్రీలక్ష్మి అన్నారు. వరల్డ్ నర్సింగ్ డే సందర్భంగా మంగళవారం కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రిలో నర్సింగ్ సిబ్బంది వేడుకలు నిర్వహించారు. వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ శ్రీలక్ష్మి జ్యోతిప్రజ్వలన చేసి అనంతరం కేక్ కట్ చేసి మాట్లాడారు. ఆరోగ్య వ్యవస్థలో నర్సుల పాత్ర అత్యంత కీలకమైందని చెప్పారు. రోగుల సేవలో నర్సులు చూపే అంకితభావం, సహనం, మానవత్వం హాస్పిటల్‌కు మంచి పేరు తీసుకొస్తాయని పేర్కొన్నారు. వైద్యులు చికిత్స అందిస్తే, ఆ చికిత్సను రోగికి సమర్థవంతంగా అందించే బాధ్యత నర్సులదేనని తెలిపారు. ప్రతి రోగిని కుటుంబ సభ్యుడిగా భావించి సేవలు అందించినప్పుడే నర్సింగ్ వృత్తికి మరింత గౌరవం పెరుగుతుందని ఆమె అభిప్రాయపడ్డారు. వేడుకల సందర్భంగా నర్సుల సేవలను కొనియాడుతూ పలువురు వైద్యులు అభినందనలు తెలిపారు. నర్సులు ఆరోగ్య రంగానికి వెన్నెముకలుగా నిలుస్తూ రోగులు కోలుకోవడంలో కీలకపాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. చివరగా నర్సింగ్ సిబ్బందికి సన్మానం చేసి జ్ఞాపికలు అందజేశారు. మెడికవర్ ఆసుపత్రి సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ ఆద్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు డాక్టర్ వినయ్, డాక్టర్ అనీష్, డాక్టర్ లోకేష్, డాక్టర్ సత్యనారాయణ, డాక్టర్ నయన, డాక్టర్ తాహా, డాక్టర్ ఉపేందర్‌రెడ్డి, డాక్టర్ విష్ణువర్ధన్‌రెడ్డి, నర్సింగ్ సూపరింటెండెంట్ లావణ్య, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ప్రియాంక, మార్కెటింగ్ మేనేజర్ కోట కర్ణాకర్, హెచ్‌ఆర్ మేనేజర్ ఈశ్వర్, సీఎస్‌వో గౌస్‌బాబా తదితరులు పాల్గొన్నారు.

# స్వామి వివేక్‌పటేల్‌ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు

**పెద్దపల్లి ప్రతినిధి మే 12 ప్రజా జ్యోతి;**

రోడ్డు ప్రమాదంలో ఇటీవల గాయపడి చికిత్స పొందుతున్న ఆకుల స్వామి వివేక్ పటేల్‌ను మంథని మాజీ ఎమ్మెల్యే, మాజీ జెడ్పి చైర్మన్ పుట్ట మధు పరామర్శించారు. పెద్దపల్లి జిల్లా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న జాతీయ బీసీ సంఘం నేషనల్ కోఆర్డినేటర్ ఆకుల స్వామి వివేక్‌పటేల్ ఆరోగ్య వివరాలను వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ప్రమాదంలో గాయపడిన స్వామికి ధైర్యం చెప్పి, బాధితుడికి మెరుగైన వైద్యసేవలు అందించాలని వైద్యులను కోరారు. మాజీ ఎమ్మెల్యేతో పాటు మాజీ కౌన్సిలర్లు పెంచాల శ్రీధర్, పూదరి చంద్రశేఖర్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఉప్పు రాజ్‌కుమార్ తదితరులున్నారు.



# తుది దశలో ఉన్న భవనాలు, పనులు వేగంగా పూర్తి చేయాలి

- పూర్తి అయిన పనులను ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలి
- విద్యాశాఖ వారోత్సవాలు ప్రణాళిక ప్రకారం నిర్వహించాలి
- జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్
- పీఎంశ్రీ, ఏఏపీసీ పనులు, అంగన్వాడి కేంద్రాలు, టాయిలెట్ల తదితర నిర్మాణాలపై టీజీఈ డబ్ల్యూఐడీసీ, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ శాఖ అధికారులతో సమీక్ష

**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి మే -12 (ప్రజాజ్యోతి)**

టీజీఈడబ్ల్యూఐడీసీ, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ శాఖల ఆధ్వర్యంలో చేపట్టి తుది దశలో ఉన్న భవనాలు, పనులను వేగంగా పూర్తి చేయాలని ఆయా శాఖల అధికారులను జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. పీఎంశ్రీ, అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీలు (ఏఏపీసీ), నాబార్డ్, ఎన్ఆర్ఈజీఎస్, సమగ్ర శిక్ష కింద జిల్లాలోని వివిధ మండలాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో సైన్స్ ల్యాబ్ భవనాలు, అలాగే అదనపు తరగతి గదులు, ఇంకుడు గుంతలు, మేజర్, మైనర్ మరమ్మత్తు పనులు అంగన్వాడి కేంద్రాలు, టాయిలెట్ల నిర్మాణాలపై టీజీఈ డబ్ల్యూఐడీసీ, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ శాఖ అధికారులు, జిల్లా విద్యాధికారి, ఆయా శాఖల ఏఈలతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో మంగళవారం జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ముందుగా మండలాల వారీగా చేపట్టిన పనులు, పురోగతిపై ఆయా మండల విద్యాధికారులు, ఏఈలతో సుదీర్ఘ సమీక్ష చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా 99 రోజుల కార్యాచరణ కింద విద్యాశాఖ వారోత్సవాలను షెడ్యూల్ ప్రకారం ఘనంగా నిర్వహించాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు ఆయా కార్యక్రమాల్లో జిల్లా విద్యాధికారి, ఎంఈఓలు, ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.టీజీఈడబ్ల్యూఐడీసీ శాఖ ఆధ్వర్యంలో చేపట్టి పూర్తయిన అదనపు తరగతి భవనాలు, ఇంకుడు గుంతలు, మేజర్ మైనర్ పనులు జిల్లాలో 21 పూర్తి అయ్యాయని, వాటిని ఈ విద్యా శాఖ వారోత్సవాల్లో పండుగ వాతావరణంలో ప్రారంభించాలని ఆదేశించారు. అలాగే నూతన భవనాలు, పనులకు శంకుస్థాపన చేయాలని సూచించారు. అలాగే అంగన్వాడీ కేంద్రాలు, టాయిలెట్లు నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయాలని, అన్ని సౌకర్యాలు పూర్తి చేసి ఈ విద్యా సంవత్సరం ప్రారంభం నాటికి సిద్ధం చేయాలని ఆదేశించారు. విద్యాశాఖ, ఇంజనీరింగ్ శాఖ అధికారులు సంయుక్తంగా పనులు తనిఖీ చేయాలని సూచించారు. ఆయా శాఖల ఆద్వర్యంలో చేపట్టిన పనులను ఒక ప్రణాళిక ప్రకారం పూర్తి చేసి.. రానున్న విద్యా సంవత్సరం నుంచి అందుబాటులోకి తీసుకురావాలని తెలిపారు.సమీక్షలో పంచాయతీ రాజ్ ఎస్ఈ గిరీష్ బాబు, టీజీఈ డబ్ల్యూ ఐడీసీ ఈఈ అశోక్ కుమార్, జిల్లా విద్యాధికారి జగన్ మోహన్ రెడ్డి, జీసీడీఓ పద్మజ తదితరులు పాల్గొన్నారు.



# సుల్తానాబాద్ అల్ఫోర్స్‌కు సీబీఎస్ఈ గుర్తింపు

**సుల్తానాబాద్, మే 12: (ప్రజా జ్యోతి)**

సుల్తానాబాద్ పట్టణంలోని అల్ఫోర్స్ హై స్కూల్ పాఠశాలకు కేంద్ర మాధ్యమిక విద్యా మండలి (సీబీఎస్ఈ) గుర్తింపు లభించినట్లు అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత 14 సంవత్సరాలుగా సుల్తానాబాద్ పట్టణంలో నాణ్యమైన విద్యను అందిస్తూ విద్యార్థులను అన్ని రంగాల్లో ప్రతిభావంతులుగా తీర్చిదిద్దుతున్నామని పేర్కొన్నారు. పాఠశాలలో ఉన్న మౌలిక వసతులు, బోధనా ప్రమాణాలు, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల అభివృద్ధికి అమలు చేస్తున్న ప్రణాళికలను పరిశీలించిన అనంతరం సీబీఎస్ఈ గుర్తింపు లభించిందన్నారు. నూతన విద్యా విధానానికి అనుగుణంగా విద్యార్థుల్లో సృజనాత్మకత, విశ్లేషణాత్మక ఆలోచన, కమ్యూనికేషన్ నైపుణ్యాలను పెంపొందించేలా బోధన కొనసాగిస్తున్నామని తెలిపారు. సీబీఎస్ఈ విధానం వల్ల జాతీయస్థాయి పరీక్షలైన ఐఐటీ, నీట్ వంటి ప్రవేశ పరీక్షల్లో విద్యార్థులకు మెరుగైన అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. ఇప్పటికే అల్ఫోర్స్ గ్రూప్‌లో రెండు సీబీఎస్ఈ పాఠశాలలు ఉన్నాయని, సుల్తానాబాద్ పాఠశాల మూడవదిగా గుర్తింపు పొందిందన్నారు. పాఠశాల సీబీఎస్ఈ అఫిలియేషన్ నంబర్ 3630668 అని వెల్లడించారు. ఈ గుర్తింపు సాధనలో కృషి చేసిన బోధనా సిబ్బందికి, తల్లిదండ్రులకు, విద్యార్థులకు ఆయన అభినందనలు తెలిపారు.




# ధాన్యం కొనుగోళ్ళ వేగవంతంపై ప్రత్యేక దృష్టి

**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి మే 12:**

(ప్రజాజ్యోతి) రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా ఐకేపీ, ప్యాక్స్, మెప్మా, డీసీఎంఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కొనుగోలు కేంద్రాల్లో రైతుల నుండి సేకరించిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లులకు తరలించడానికి, రైతులకు క్షేత్ర స్థాయిలో ఇబ్బందులు తలెత్తకుండా చేయాల్సిన ఏర్పాట్ల పై జిల్లా యంత్రాంగం ప్రత్యేక చర్యలు తీసుకుంటుంది. ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి సంబంధిత శాఖల జిల్లా అధికారులతో పాటు, జిల్లాలోని మండలాల ప్రత్యేక అధికారులు, తహశీల్దార్లు, ఇతర సిబ్బంది తమ పరిధిలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసి, క్షేత్ర స్థాయిలో రైతులకు ఇబ్బందులు కలగకుండా కొనుగోలు కేంద్రం నిర్వాహకులకు సూచనలు చేస్తూ, కొనుగోళ్ళ ప్రక్రియ వేగవంతం చేయడంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు.రైతుల నుండి తూకం వేసి సేకరించిన ధాన్యం మిల్లులకు తరలించేందుకు వాహనాలు అందుబాటులో ఉండేలా పర్యవేక్షణ చేస్తున్నారు. జిల్లాలోని తంగళ్ళపల్లి మండలం అంకుసాపూర్, లక్ష్మీపూర్ గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను మండల ప్రత్యేక అధికారి షర్ఫుద్దీన్, వేములవాడ రూరల్ మండలం చెక్కపల్లి, నూకలమర్రి గ్రామాల్లోని కొనుగోలు కేంద్రాలను మండల ప్రత్యేక అధికారి లక్ష్మీరాజం మంగళవారం తనిఖీ చేశారు. అలాగే మిగతా మండలాల ప్రత్యేక అధికారులు, మండలాల తహసీల్దార్లు క్షేత్ర స్థాయిలో కొనుగోలు కేంద్రాల నిర్వాహకులతో సమన్వయం చేసుకుంటూ ఇబ్బందులు తలెత్తకుండా పర్యవేక్షిస్తున్నారు.



# ఆదర్శ కళాశాలలో ఇంటర్ ప్రవేశాలు ప్రారంభం

**ధర్మారం, మే12(ప్రజాజ్యోతి న్యూస్):**

ధర్మారం మండలంలోని ఆదర్శ కళాశాలలో 202627 విద్యా సంవత్సరానికి ఇంటర్ ప్రథమ సంవత్సరం ప్రవేశాల ప్రక్రియ మంగళవారం ప్రారంభమైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఈరవేణి రాజ్ కుమార్ తెలిపారు.విద్యార్థులు తెలంగాణ మోడల్ స్కూల్స్ వెబ్‌సైట్ ద్వారా లేదా నేరుగా ధర్మారం ఆదర్శ కళాశాలలో దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. దరఖాస్తు కోసం పదవ తరగతి ఆన్‌లైన్ మెమో,కుల ధ్రువీకరణ పత్రం,ఆదాయ ధ్రువీకరణ పత్రం,స్టడీ సర్టిఫికేట్,ఆధార్ కార్డు జిరాక్స్ ప్రతులు,నాలుగు పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు.ఇంటర్ ప్రథమ సంవత్సరంలో MPC, BiPC, CEC, ACE గ్రూపులలో ఒక్కో గ్రూపుకు 40 సీట్లు చొప్పున అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. ఆన్‌లైన్ లేదా ఆఫ్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు పదవ తరగతి మార్కుల ఆధారంగా మెరిట్ ప్రకారం ప్రవేశాలు కల్పిస్తామని చెప్పారు. జూన్ మొదటి వారంలో తరగతులు ప్రారంభం కానున్న నేపథ్యంలో విద్యార్థులు త్వరగా అడ్మిషన్లు పూర్తి చేసుకోవాలని సూచించారు. బాలికల కోసం ఉచిత హాస్టల్ సదుపాయం కూడా అందుబాటులో ఉందని తెలిపారు.విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని ఉన్నత విద్యతో మంచి భవిష్యత్తు నిర్మించుకోవాలని ప్రిన్సిపాల్ ఆకాంక్షించారు.



# గొల్లపల్లి గుట్టలపై 'మట్టి' మాఫియా పంజా

- **నిమ్మకు నీరెత్తినట్లు అధికారులు**
- **రాత్రికి రాత్రే తరలిపోతున్న సర్కారు సంపద..**
- **'ప్రజావాణి'లో వార్డు మెంబర్ ఫిర్యాదు**


**గొల్లపెల్లి మే12 ప్రజాజ్యోతి**

జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలో అక్రమ మట్టి తవ్వకాలు యధేచ్ఛగా సాగుతున్నాయి కొందరు జెసిబి గుత్తేదారులు ప్రభుత్వ ఆస్తులైన గుట్టలను నిలువునా తొలి చేస్తూ మట్టిని ఇతర ప్రాంతాలకు అమ్ముకుంటూ సొమ్ము చేసుకుంటున్నారు అధికారుల కళ్లముందే ఈ దందా సాగుతున్నా వారు పట్టించుకోకపోవడంపై స్థానికులు మండిపడుతున్నారు

**హోరెత్తుతున్న శబ్దాలు**

సోమవారం జగిత్యాల కలెక్టరేట్‌లో నిర్వహించిన 'ప్రజావాణి'లో గొల్లపల్లి వార్డు మెంబర్ సాంగేమ్ కళ్యాణ్ జిల్లా డిప్యూటీ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్రమార్కుల ఆగడాలను వివరించారు

అధికారుల పర్యవేక్షణ లోపంతో గుట్టలు చెరువులు అక్రమార్కుల పాలవుతున్నాయిని పగలు నిశ్శబ్దంగా ఉంటూ రాత్రి కాగానే జెసిబిలతో గుట్టలను తవ్వేస్తూ ట్రాక్టర్ల ద్వారా మట్టిని తరలిస్తున్నారుని ట్రాక్టర్లకు అమర్చిన భారీ సౌండ్ బాక్సులతో విపరీతమైన శబ్దాలు చేస్తూ అర్ధరాత్రి వేళ ప్రజల నిద్రకు భంగం కలిగిస్తున్నారుని అన్నారు ప్రభుత్వ ఆస్తులను కాపాడాల్సిన అధికారులు మామూళ్ల మత్తులో ఉన్నారా? అన్న అనుమానం కలుగుతోంది రాత్రిపూట జెసిబిల చప్పుడుతో ఊరు ఊరంతా వణికిపోతోంది ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి అక్రమ తవ్వకాలను అడ్డుకోవాలని వినతి పత్రం అందజేసినట్లు పేర్కొన్నారు ఈ అక్రమ దందాను అరికట్టాలని బాధ్యులైన గుత్తేదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని గొల్లపల్లి ప్రజలు తరపున డిమాండ్ చేస్తున్నారు ప్రజావాణిలో అందిన ఫిర్యాదుపై జిల్లా యంత్రాంగం ఏ విధంగా స్పందిస్తుందో వేచి చూడాలి




## ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలి వేంద్రం ఏర్పాటు

**ఎండ పల్లి, మే 12,ప్రజా జ్యోతి**

మండలంలోని గుల్లకోట బస్టాండ్ ఆవరణలో మంగళవారం గ్రామ సర్పంచ్ గొల్లపెల్లి మల్లేష్ గౌడ్ చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.పలు గ్రామాల నుంచి ప్రయాణికులు వస్తుంటారన్నారు. అలాగే వేసవిలో గ్రామస్తులు,ప్రయాణికుల దాహార్తిని తీర్చేందుకు ఈ చలివేంద్రం ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు




## పోతూర్ గ్రామంలో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

**ఇల్లంతకుంట మే12(ప్రజజ్యోతి)**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని పోతూర్ గ్రామంలో హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించినారు ఈ వేడుకలకు ప్రత్యేక అతిథిగా హాజరైన రాజన్న సిరిసిల్ల జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు ఈ సందర్భంగా సిద్ధం వేణు మాట్లాడుతూ ఆ హానుమంతుని ఆశీస్సులతో ప్రజలు అందరూ సుఖసంతోషాలతో సుభిక్షంగా జీవించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని అన్నారుఅనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ పట్నం అశ్విని శ్రీనివాస్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కదురు శేఖర్ ఆకుల మహేందర్ గంగారెడ్డి ఆకుల రాజు వెంకటేశ్వర భజన మండలి సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు



## హిందూ ఏక్తా ర్యాలీ కి తరలివెల్లిన బిజెపి నాయకులు

**గంభీరావుపేట మే 12 (ప్రజా జ్యోతి);**

గంభీరావుపేట మండలానికి చెందిన బిజెపి నాయకులు మంగళవారం రోజున కరీంనగర్ లో జరిగే హిందూ ఏక్తా ర్యాలీకి భారీగా తరలి వెళ్లారు. తల్లి వెళ్లిన వారిలో బిజెపి మండల అధ్యక్షుడు కోడి రమేష్, నాగంపేట గ్రామ సర్పంచ్ మద్దుల రాజిరెడ్డి దోమకొండ కృష్ణ కాంత్ యాదవ్ మాజీ మండలాధ్యక్షుడు గంట అశోక్ ,డాక్టర్ సత్యనారాయణ, మల్లేశం, పత్తి స్వామి రాజ్, బండదేవయ్య, సర్వోత్తమ్, నర్సింలు, తో పాటు పలువురు బిజెపి నాయకులు ర్యాలీకి తరలి వెళ్లారు.



# ధాన్యం అన్‌లోడ్‌లో జాప్యం వద్దు

- **రైస్ మిల్లుల పరిశీలన**
- **మిల్లర్లకు కలెక్టర్ సత్యప్రసాద్ ఆదేశాలు**

**కొడిమ్యాల, మే 12,(ప్రజాజ్యోతి):**

వరి ధాన్యం సేకరణ, నిల్వలు, మిల్లింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని,ధాన్యం ఆన్ లోడ్ లో జాప్యం చేయొద్దని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మిల్లర్లకు సూచించారు. మంగళవారం మండలంలోని చెప్యాల, నమిలికొండ గ్రామాల్లోని పలు రైస్ మిల్లులను ఆకస్మికంగా పరిశీలించారు. కొనుగోలు కేంద్రాల నుంచి వచ్చే ధాన్యాన్ని వెంటనే అన్‌లోడ్ చేసి లారీలను త్వరగా పంపించాలని మిల్లర్లను ఆదేశించారు. రైతులు, రవాణాదారులకు ఇబ్బందులు లేకుండా నిల్వలు, మిల్లింగ్ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. ధాన్యం నిల్వలు, తేమ శాతం, మిల్లింగ్ సామర్థ్యాన్ని పరిశీలించి ప్రభుత్వ నిబంధనల మేరకు పనులు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. హమాలీలను అందుబాటులో ఉంచుకొని ధాన్యాన్ని వెంటనే దింపుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఆర్డీవో మధుసూదన్, సివిల్ సప్లైస్ డీఎం జితేంద్ర ప్రసాద్,తహసీల్దార్ నరేష్,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## అగ్రహారం పాల్టెకినిక్ కళాశా ల డిగ్రీ కళాశాల వద్ద ఆంక్షలు.

**వేములవాడ,మే,12:ప్రజాజ్యోతి.**

బుధవారం రోజున 13052026 న వేములవాడ మండల పరిధి లో పాలిసెట్ (POLYCET)2026 ప్రవేశపరీక్షఉదయం 11.00గంటలనుండిమధ్యాహ్నం1.30గంటల వరకు నిర్వహించబడనున్నది. పరీక్షలుప్రశాంతంగా,పారదర్శకంగా జరిగే విధంగా ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ అండ్ తహసీల్దార్ వేములవాడ మండలం భారతీ య నాగరిక సురక్ష సంహిత (BNSS) సెక్షన్ 163 ప్రకారం పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో నిషేధాజ్ఞలు జారీ చేశారు. వేములవాడ మండల పరిధిలోని ప రీ క్షా కేం ద్రా లు 1 . S R R S ప్ర భు త్వ పాలిటెక్నిక్కళాశాల, అగ్రహారం 2.ప్రభుత్వడిగ్రీకళాశాల,అగ్రహారంపరీక్షా కేంద్రాల చుట్టూ 200 మీటర్ల పరిధిలో క్రింది ఆంక్షలు అమలులో ఉంటాయి ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది గుంపులుగా చేరడం నిషేధంఅనధికారిక వ్యక్తులు, తల్లిదండ్రులు, కోచింగ్ ఏజెంట్లు మరియు సాధారణ ప్రజలు పరీక్షా కేంద్రాల వద్ద సంచరించడం నిషేధం లౌడ్ స్పీకర్లు, పబ్లిక్ అడ్రస్ సిస్టమ్స్ మరియు శబ్ద కాలుష్యానికి కారణమయ్యే పరికరాల వినియోగం నిషేధం జిరాక్స్/ఫోటోకాపీ దుకాణాలు, ఇంటర్నెట్ సెంటర్లు మరియు మాల్ ప్రాక్టీస్‌కు దోహదపడే మొబైల్ ఆధారిత సేవలు పరీక్ష సమయాల్లో మూసివేయాలి 13052026 తేదీన ఉదయం 11:00 గంటల నుండి మధ్యాహ్నం 1:30 గంటల వరకు ఈ ఉత్తర్వులు ఖచ్చితంగా అమల్లో ఉంటాయి. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ప్రజలు, తల్లిదండ్రులు, స్థానికులు పోలీస్ శాఖకు సహకరించి పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా సహాయపడగలరు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై సంబంధిత చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకోబడును. ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ వేములవాడ టౌన్ పోలీస్ స్టేషన్

## మోదీ వ్యాఖ్యలను వక్రీకరించడం తగదు

- **కాంగ్రెస్ నేతలు చౌకబారు విమర్శలు మానుకోవాలి**
- **టీచర్ ఎమ్మెల్సీ మల్క కొమరయ్య**

**పెద్దపల్లి ప్రతినిధి, జూన్ 12 ప్రజా జ్యోతి;**



ప్రధాని నరేంద్ర మోదీ తెలంగాణ పర్యటన సందర్భంగా చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ నేతలు కావాలనే వక్రీకరిస్తున్నారని టీచర్ ఎమ్మెల్సీ మల్క కొమరయ్య మండిపడ్డారు. హైదరాబాద్‌లోని ఎమ్మెల్సీ క్యాంపు కార్యాలయంలో గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రపంచ దేశాలు మెచ్చుకునే దూరదృష్టి కలిగిన నాయకుడు మోదీ అని, ఆయన నాయకత్వంలో భారతదేశ ప్రతిష్ట అంతర్జాతీయ స్థాయిలో మరింత పెరిగిందని కొమరయ్య పేర్కొన్నారు. అలాంటి నాయకుడిని విమర్శించే స్థాయి కాంగ్రెస్ నేతలకు లేదన్నారు. తెలంగాణలో భారతీయ జనతా పార్టీకి, ప్రధాని మోదీకి పెరుగుతున్న ప్రజాదరణను చూసి కాంగ్రెస్ నాయకులు ఓర్వలేక తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. ప్రజలు మెట్రో రైళ్లు, ప్రజా రవాణా సదుపాయాలను వినియోగించుకోవాలని, సౌరశక్తి, విద్యుత్ వాహనాల వాడకాన్ని పెంచాలని ప్రధాని సూచించడం తప్పేంటని ప్రశ్నించారు. దేశం క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంటున్న సమయంలో గతంలో అనేక మంది ప్రధానులు కూడా ప్రజలకు ఇలాంటి సూచనలు చేశారని గుర్తుచేశారు. మాజీ ప్రధానులు జవహర్‌లాల్ నెహ్రూ, ఇందిరాగాంధీ, లాల్‌బహదూర్ శాస్త్రి కూడా ప్రజల ప్రయోజనాల దృష్ట్యా పలు సూచనలు చేసిన విషయాన్ని కాంగ్రెస్ నేతలు మరిచిపోయారా అని ప్రశ్నించారు. ఆర్థిక సంక్షోభ సమయంలో సబ్సిడీల విషయంలో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ చేసిన వ్యాఖ్యలను కూడా గుర్తు చేశారు. 1967లో బంగారం కొనుగోళ్లపై ఇందిరాగాంధీ చేసిన వ్యాఖ్యలు దేశ పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని చేసినవేనని పేర్కొన్నారు. ప్రధాని మోదీ ప్రజా క్షేమం కోరి మాట్లాడితే దానిని తప్పుగా చూపించడం కాంగ్రెస్‌కు అలవాటైందని, గుడ్డుమీద ఈకలు పీకే ధోరణిని కాంగ్రెస్ మానుకోవాలని కొమరయ్య విమర్శించారు.

# పరీక్ష కేంద్రం వద్ద ఆంక్షలు.

వేములవాడ,మే,12:ప్రజాజ్యోతి.

వేములవాడ మండలతహసీల్దార్ అండ్ ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ ఎ జయంత్కుమార్ఉత్తర్వులమేరకు,ఇంటర్మీడియట్ అడ్వాన్స్డ్ సప్లిమెంటరీపబ్లిక్పరీక్షలు(IPASE May 2026)తేదీలు 13052026నుండి 20052026వరకు వేములవాడప్రభుత్వబాలురఉన్నతపాఠశాల (సెంటర్కోడ్ : 37005) లో నిర్వహించబడనున్నాయి. పరీక్షల సజావుగా, ప్రశాంతంగా నిర్వహణ కొరకు భారతీయ నాగరిక సురక్ష సంహిత(BNSS)సెక్షన్ 163 ప్రకారం పరీక్షా కేంద్రం పరి సర ప్రాంతాలలో నిషేధాజ్ఞలు అమల్లో ఉంటాయి. ఈ మేరకు వేములవాడ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో క్రింది ఆంక్షలు అమలులో ఉంటాయి

1.పరీక్షాకేంద్రంచుట్టూ200మీటర్ల పరిధిలోపరీక్షసమయాల్లోనిషేధాజ్ఞలు అమల్లో ఉంటాయి.

2.పరీక్షాకేంద్రంసమీపంలోఐదుగురు లేదాఅంతకంటేఎక్కువమంది గుంపులుగా చేరడం నిషేధం.

3.అనధికారికవ్యక్తులు,తల్లిదండ్రులు, కోచింగ్సెంటర్ప్రతినిధులు మరియు సాధారణ ప్రజలుకేంద్రం వద్దతిరగడంనిషేధం.

4.లౌడ్స్పీకర్లు,పబ్లిక్అడ్రెస్సిస్టమ్స్ లేదా శబ్ద కాలుష్యం కలిగించే పరికరాల వినియోగం నిషేధం.

5.పరీక్షాకేంద్రంసమీపంలోనిజిరాక్స్/ఫోటోకాపీషాపులు,ఇంటర్నెట్ సెంటర్లు మరియు మాల్ప్రాక్టీస్కు సహకరించేసేవలుపరీక్షసమయాల్లో మూసివేయాలి.

6.పైఉత్తర్వులనుపోలీసులుకఠినంగా అమలు చేస్తారు. పరీక్షలు జరుగుతున్న రోజుల్లో ఉదయం 9:00 గంటల నుండి సాయంత్రం 5:30 గంటల వరకు ఈ ఆంక్షలు అమల్లో ఉంటాయి. ప్రజలు, విద్యార్థుల తల్లిదండ్రులు మరియు వ్యాపార సంస్థల నిర్వాహకులు పోలీసు శాఖకు సహకరించి పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా సహకరించవలసిందిగా వేములవాడ టౌన్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కోరారు. ఉత్తర్వులను ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడును.

# ఉద్యోగుల అండగా...

- నాలుగోసారి ఏకగ్రీవంగా బొంకూరి శంకర్
- పెద్దపల్లి జిల్లా టీఎన్జీవో అధ్యక్ష పదవి మరోసారి మన శంకరన్నకే
- సేవా దృక్పథం, సమన్వయంతో ఉద్యోగుల మనసు గెలుచుకున్న నాయకుడు
- జిల్లా ఆవిర్భావం నుండి ఆయనే ఉద్యోగ నాయకుడు

పెద్దపల్లి ప్రతినిధి, మే 12 ప్రజా జ్యోతి;





పెద్దపల్లి జిల్లా తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారుల సంఘం (టీఎన్జీవో) జిల్లా అధ్యక్షునిగా బొంకూరి శంకర్ వరుసగా నాలుగోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జిల్లా ఏర్పాటైనప్పటి నుంచి నేటి వరకు ఉద్యోగుల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ వరుస విజయాలు సాధించడం ఆయన నాయకత్వానికి నిదర్శనంగా నిలిచింది. మంగళవారం పెద్దపల్లి సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (ఐడీఓసీ) ప్రాంగణంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయ కళ్యాణ మండపంలో నిర్వహించిన టీఎన్జీవో జిల్లా సంఘ ఎన్నికలు ఉత్సాహంగా సాగాయి. ఎన్నికల అధికారిగా డి. శ్రీనివాస్, సహాయక ఎన్నికల అధికారిగా రవికుమార్ వ్యవహరించారు. నామినేషన్ల స్వీకరణ నుంచి ఎన్నికల ప్రక్రియ వరకు అన్ని దశలు ప్రశాంతంగా నిర్వహించగా, సభ్యులందరూ ఏకగ్రీవంగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షునిగా బొంకూరి శంకర్ ఎన్నికవగా, ప్రధాన కార్యదర్శిగా ఆయిరెడ్డి సందీప్ రెడ్డి, అసోసియేట్ అధ్యక్షురాలిగా గోపు అనిత, కోశాధికారిగా ఎడ్ల కొమురయ్య ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా ఏ. శ్రీనివాస్, ఎస్. మహేందర్ రెడ్డి, వి. శ్రీనివాస్, కె. స్వప్నకుమారి, సంయుక్త కార్యదర్శులుగా ఈ. ప్రవీణ్, ఎం. శ్రీధర్, బి. రమేష్, పి. సౌమ్య ఎన్నికయ్యారు. పబ్లిసిటీ కార్యదర్శిగా డి. నిశాంత్ రావు, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా పి. అంజయ్య, ఈసీ సభ్యులుగా శిల్ప, స్వప్న, శివధర్మతేజ, ముస్తఫా ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా చెల్లింపులు మరియు గణాంక అధికారి ప్రభాకర్, జిల్లా ఉపాధి కల్పన అధికారి రాజశేఖర్ పాల్గొని నూతనంగా ఎన్నికైన నాయకులను అభినందించి సన్మానించారు. ఈ సందర్భంగా బొంకూరి శంకర్ మాట్లాడుతూ వరుసగా నాలుగోసారి ఏకగ్రీవంగా ఎన్నిక చేయడం పట్ల ఉద్యోగులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఉద్యోగులు తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు మరింత బాధ్యతతో పనిచేస్తానని, జిల్లా ఉద్యోగులకు ఏ సమస్య వచ్చినా అండగా నిలుస్తానని హామీ ఇచ్చారు. ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన సందీప్ రెడ్డి మాట్లాడుతూ కష్టపడి పనిచేసే నాయకత్వానికి ఉద్యోగులు ఎల్లప్పుడూ ఆదరణ ఇస్తారని అన్నారు. శంకర్ నాయకత్వంలో ఉద్యోగుల సంక్షేమం కోసం అంకితభావంతో పనిచేస్తామని తెలిపారు.

ఉద్యోగుల మనసు గెలుచుకున్న నాయకుడు

2017లో జిల్లా ఏర్పాటైన తర్వాత జరిగిన తొలి టీఎన్జీవో ఎన్నికల నుంచే బొంకూరి శంకర్ జిల్లా అధ్యక్షునిగా బాధ్యతలు చేపట్టి ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో ముందుండి పోరాటం చేస్తున్నారు. నాలుగో తరగతి ఉద్యోగి నుంచి గెజిటెడ్ అధికారి వరకు ఎవరికైనా సమస్య వస్తే ముందుండి స్పందించే నాయకుడిగా గుర్తింపు పొందారు. పీఆర్సీ అమలు, బదిలీలు, పదోన్నతులు, ఉద్యోగ భద్రత వంటి కీలక అంశాల్లో ఉద్యోగులకు వెన్నంటి నిలుస్తూ విశ్వాసాన్ని సంపాదించారు. పదవిని అధికారంగా కాకుండా బాధ్యతగా భావిస్తూ అందరినీ కలుపుకొని నడిచే నాయకత్వంతో ప్రత్యేక గుర్తింపు పొందారు.

సేవా కార్యక్రమాల్లోనూ ముందంజ

ఉద్యోగ సంఘ నాయకుడిగానే కాకుండా సామాజిక, ఆధ్యాత్మిక కార్యక్రమాల్లోనూ బొంకూరి శంకర్ చురుకుగా వ్యవహరిస్తున్నారు. జిల్లా కలెక్టరేట్ పరిధిలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ చైర్మన్గా కొనసాగుతూ పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలకు నేతృత్వం వహిస్తున్నారు. పైస్థాయి అధికారులతో పాటు కిందిస్థాయి సిబ్బందితో సమన్వయం సాధిస్తూ అందరివాడిగా నిలుస్తున్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి అర్బన్ అధ్యక్షుడు పురుషోత్తం రెడ్డి, పెద్దపల్లి రూరల్ అధ్యక్షుడు అమరేందర్ రెడ్డి, కార్యదర్శి ప్రేమ్ సాగర్, కోశాధికారి రామచంద్రం, రామగుండం అధ్యక్షుడు జగన్, సుల్తానాబాద్ అధ్యక్షురాలు భాగ్యమ్మ, కార్యదర్శి రాజిరెడ్డి, మంథని అధ్యక్షుడు శంకర్, కార్యదర్శి పవన్, కోశాధికారి అనిల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి నియోజకవర్గాన్ని పర్యాటకంగా తీర్చిదిద్దుతున్నాం..

- రూ. 6 కోట్లతో సబ్బితం గౌరి గుండాల జలపాతం అభివృద్ధి..
- పెద్దపల్లి ప్రాంతాన్ని ఆహ్లాదకరంగా మారుస్తాం..
- రూ. 43 లక్షలతో ప్లాస్టిక్ వ్యర్థాల మేనేజ్మెంట్ యూనిట్..
- ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ. చింతకుంట విజయరమణ రావు

పెద్దపల్లి ప్రతినిధి మే 12 ప్రజా జ్యోతి;

పెద్దపల్లి నియోజకవర్గాన్ని పర్యటక రంగంగా తీర్చిదిద్దేందుకు శక్తివంతం లేకుండా కృషి చేస్తానని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చింతకుంట విజయ రమారావు పేర్కొన్నారు. పెద్దపల్లి మండలం సబ్బితం గ్రామంలో రూ. 6 కోట్లతో గౌరి గుండాల జలపాతం అభివృద్ధి పనులకు ప్రభుత్వ అధికారులతో మరియు స్థానిక నాయకులతో కలిసి శంకుస్థాపన చేసి అనంతరం మండలంలోని గౌరెడ్డిపేట గ్రామంలో రూ. 43 లక్షలతో ప్లాస్టిక్ వ్యర్థాల మేనేజ్మెంట్ యూనిట్ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన గౌరవ ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ. చింతకుంట విజయరమణ రావు గారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే విజయరమణ రావు గారు మాట్లాడుతూ.. తెలంగాణలోని పెద్దపల్లి జిల్లాలో ఉన్న ఒక ప్రముఖ పర్యాటక ప్రదేశం సబ్బితం జలపాతం అని ఇది పెద్దపల్లి మండలం, సబితం గ్రామం సమీపంలో గట్టు సింగారం కొండల నుండి ఉద్భవించి, వర్షాకాలంలో (జులై నుండి నవంబర్ వరకు) ఆకట్టుకునేలా ప్రవహిస్తుంది. పెద్దపల్లి నుండి 15 కి.మీ దూరంలో ఉన్న ఈ జలపాతం, స్థానికంగా "గౌరీ గుండాలుగా పిలవబడుతూ, దట్టమైన అటవీ ప్రాంతంలో సందర్శకులను ఆకర్షిస్తోందని రాష్ట ప్రభుత్వం రూ. 6 కోట్లతో జలపాతం అభివృద్ధి చేయడం జరుగుతుందని గత పాలకులు ఈ జలపాతాన్ని ఎన్ని సార్లు సందర్శించిన తట్టెడు మట్టికూడా తీసిన పాపాన పోలేదని కానీ ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ సర్కార్ అధికారంలోకి వచ్చిన తర్వాత తాను శాసనసభ్యునిగా ఎన్నికైన తర్వాత రూ. 6 కోట్లు వెచ్చించి అభివృద్ధి పరుస్తున్నామని అవసరమైతే జలపాతం అభివృద్ధికి మరిన్ని నిధులు మంజూరు చూపిస్తామని తెలిపారు. సబితం జలపాతాలు వర్షాకాలంలో గట్టుసింగారం కొండల నుండి నీరు ఉప్పొంగి ప్రవహించడంతో జలపాతాలలాగా మారి అద్భుతమైన దృశ్యాన్ని ఆవిష్కరిస్తాయి. దీనిని సందర్శించడానికి చాలామంది పర్యాటకులు వస్తుంటారని వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా పర్యాటకంగా ఆహ్లాదకరంగా తీర్చేందుకు జలపాతాన్ని అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. ప్లాస్టిక్ వ్యర్థాల మేనేజ్మెంట్ యూనిట్ ద్వారా ప్లాస్టిక్ రా మెటీరియల్ తయారీ అవుతుందని తెలిపారు. గ్రామాల్లో ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించి ప్రాసెసింగ్ చేసి ముడి సరుకులు తయారు చేసి టైల్స్, దారం వాటికి ఉపయోగిస్తారని తెలిపారు. ప్లాస్టిక్ వాడకం వలన క్యాన్సర్ వచ్చే అవకాశం ఉందని, ఈ యూనిట్




వలన పర్యావరణ కాలుష్యం తగ్గి పరిశుభ్రత పెరుగుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ యూనిట్ మహిళా సంఘాల సభ్యుల ఆధ్వర్యంలో పని చేస్తుందని, దీనికి గ్రామస్థులు అందరు సహకరించని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, తహసీల్దార్,పర్యాటక అధికారులు గ్రామ సర్పంచులు, కొమ్ము సుజాత,నూనె సరోజన,మునిసిపల్ చెర్మన్ నుగుల్లా మల్లయ్య, మార్కెట్ చెర్మన్ కూర మల్ల రెడ్డి,పాలకవర్గం, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పలు గ్రామాల సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు మరియు తదితరులు పాల్గొన్నారు.